కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక : 06 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఏప్రిల్ 19, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

- రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
- సిఎం రేవంత్ సమక్షంలో కుదరిని ఒప్పందం

**హైదరాబాద్,ఏప్రిల్18(తెలుగు వెలుగు):** జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ–డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వివరాలు 2లో



## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

- సుప్రీం తీర్పులపై కపిల్ సిబల్

**న్యూఢిల్లీ,18(తెలుగు వెలుగు):** సుప్రీంకోర్టు అథారిటీని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడంపై వివరాలు 2లో

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్18(తెలుగు వెలుగు):** భారతీయ సంస్కృతి, వారస త్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృ ష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయా న్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడిం చారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభ ను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానా నికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి వివరాలు 2లో

## వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు



- రూ.800 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్
- ఎంపిగా క్విడ్‌ప్రోకు పాల్పడినట్లు ఆరోపణలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(తెలుగు వెలుగు):** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ. 800 కోట్ల విలువైన భూములు, షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 – 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలను ఈడీ అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించారు. ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. వివరాలు 2లో

## పేదరికం నుండి బయటపడుతున్న జనం



## గచ్చిబౌలి భూ అక్రమాలపై విచారణ చేయించండి: కెటిఆర్



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు
- పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం



**హైదరాబాద్,18(తెలుగు వెలుగు):** హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్‌ఆర్ నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురా నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు– కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతు న్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు– చేసుకుంది. బషీర్‌బాగ్‌లో వివరాలు 2లో

## సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

- నేషనల్ హెరాల్డ్ కేసుపై బండి సంజయ్



**హైదరాబాద్,18(తెలుగు వెలుగు):** భారతదేశ రాజ్యాంగానికి సోనియా, రాహుల్ అతీతులా? చట్టాలు వీరికి ఎందుకు వర్తించకూడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. డూప్లికేట్ గాంధీ కుటుంబం అంటూ మరోమారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నేషనల్ వివరాలు 2లో

## ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

- రెవెన్యూ మంత్రి పొంగులేటి హెచ్చరిక



**హైదరాబాద్,18(తెలుగు వెలుగు):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో అవకతవకలకు పాల్పడే ఎలాంటి వారినైనా ఉపేక్షించమని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.... ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు వివరాలు 2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

(మొదటి పేజీ తరువాయి)

కపిల్ సిబల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధన్‌ఖడ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం తనను విచారానికి, దిగ్భ్రాంతితికి గురిచేసిందని అన్నారు. తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణ ప్రజాస్వామ్య వ్యవస్థలపై న్యూక్లియర్ మిజైల్స్ తరహాలో వాడుతున్నారని ఆరోపించారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. జడ్జీలే శాసనసభ వ్యవహారాలు చూస్తున్నట్టు-, ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తుటు-÷-న్ట, సూపర్ పార్లమెంటు-ను నడిపిస్తున్నట్టు- ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉంటు-ందని, ఇందుకు ఐదు, అంతకుమించి ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు- చేయాలని అన్నారు.

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి కాకుండానే తప్పుడు సమాచారాన్ని అప్‌లోడ్ చేసిన బిల్ కలెక్టర్ జగదీష్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేయగా.. జిల్లా పంచాయతీ అధికారి జగదీష్‌ను విధుల నుంచి తొలగించారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 18 మంది లబ్ధిదారులు బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేశారనే తప్పుడు సమాచారాన్ని ఆన్‌లైన్ లో నమోదు చేశారని, దీనిపై సంబంధిత బిల్ కలెక్టర్ కు మెమో జారీ చేయగా పొరపాటు-న ఈ సమాచారాన్ని అప్ లోడ్ చేయడం అయిందని సంజా యిషి ఇవ్వడంతో ఆ బిల్ కలెక్టర్ ను ఉద్యోగాన్ని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు- జిల్లా పంచాయతీ అధికారి వెల్లడించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి అలసత్వం వహించే ఎంతటి వారినైనా సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## పేదరికం నుండి బయటపడుతున్న జనం

- కేంద్రం అనుసరిస్తున్న విధానాలే కారణం
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**కర్నూలు,ఏప్రిల్18(తెలుగు వెలుగు):** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలులోని గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం ప్రతి ఇంటిలోనూ కరెంటు-తో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జీలకే విద్యుత్ వినియోగించుకుంటు-న్నారు. ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం, విద్యుదుత్పత్తికి మళ్లీ అదే నీటిని వాడటం చాలా మంచి విధానం. ఈ విధమైన ఆలోచనలు, యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టుకు 60 సంవత్సరాలకు పైగా పని చేసే సామర్థం ఉంది. అతి త్వరలో పూర్తి సామర్థంతో పనిచేస్తుంది. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తును కూడా వినియోగించుకోవాలని అన్నారు.



## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

(మొదటి పేజీ తరువాయి)

డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ- డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.

## వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

2009- 2010- 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు- జప్తు చేసినట్లు- ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు- ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ది పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ది చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టిందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు- కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఏరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ-, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది.

## గచ్చిబౌలి భూ అక్రమాలపై విచారణ చేయించండి: కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్18(తెలుగు వెలుగు):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదని కెటిఆర్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా ప్రధానిని ఆయన కోరారు. కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ- నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని కేటీఆర్ కోరారు.

## రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

- ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం

**హైదరాబాద్,18(తెలుగు వెలుగు):** తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలాడుతన్నాయని టీపీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్‌తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలా డుతున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు ,మతాలు పంచాయతీ పెట్టేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దీన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి. నువ్ మగాడివి అయితే 10 ఏండ్లలో నీ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకు రా అంటూ సవాల్ చేశారు. దిగజారుడు భాష రాజకీ యాల్లో మంచిది కాదు. 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండీ రాష్ట్రా నికి ఏం తెచ్చారని నిలదీసారు.. కిషన్ రెడ్డికి మతం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్ రెడ్డి, సంజయ్ ..ఎంపీలతో ఏనాడైనా మాట్లాడారా.పనికిరాని వాళ్లు ఏఐ పోస్టులు పెడితే కిషన్ రెడ్డి వాటిని కాపీ కొడతాడు. బండి సంజయ్ ఎపుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు. సన్న బియ్యం కేంద్రానివి అంటడు. మరి బీజేపీపాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.




## సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

(మొదటి పేజీ తరువాయి)

హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను లక్ష్యంగా చేసుకొని ఆయన విమర్శల వర్షం కురిపించారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకునేందుకు యంగ్ ఇండియా సంస్థ పేరుతో 50 వేల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న కుట్రలో ఈ కుటుంబం మునిగిపోయిందని ఆరోపించారు. ఇదంతా యూపీఏ హయాంలోనే బయటపడిందని, నిందితులు అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. ఇందులో మోదీ, బీజేపీ పాత్ర ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీకు వాటా ఉందని నమ్మితే, ధర్నా చేయాల్సింది -టె-న్ జనపథ్ (సోనియా ఇంటి ముందు) అని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరు అయినా జైలుకెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణలో వక్ఫ్ ఆస్తులపై జరుగుతున్న రాజకీయాల పట్ల బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒవైసీ కుటుంబం వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకొని లబ్ధి పొందుతుండగా, పేద ముస్లింలకు ఏ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆలయాలు, గురుద్వారా, క్రైస్తవ మత్స్యకారుల భూములపై కూడా వక్ఫ్ పేరు చెప్పి దోచుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ చేస్తున్న ఆందోళనకు రేవంత్ ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు. ఈ పరిణామాలను అడ్డుకోకపోతే తలెత్తే సమస్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒవైసీ నిర్వహించబోయే సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రామేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఎంఐఎంకు దూరంగా ఉండాలని చెబుతుండగా, వాస్తవంలో కాంగ్రెస్-ఎంఐఎం మధ్య గాఢమైన సహకారం ఉందని అన్నారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ అంతరాత్మను నమ్ముకొని ఓటేయాలని సూచించారు. ఓటింగ్‌కు దూరంగా ఉంటే, హైదరాబాద్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## రేవంత్ సర్కార్ ఉంటుందో ..ఊడుతుందో!

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు

**వరంగల్,ఏప్రిల్18(తెలుగు వెలుగు):** అబద్ధాల పునాదులపై నిర్మితమైన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళన నడుమ ఊగిసలాడుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసత్యపు హామీలు, ఆరు గ్యారెంటీ-లంటూ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఛీత్కరింపులకు గురవుతున్నదని ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణ తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారుడో... ప్రభుత్వం కూలుడో తప్పక జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షకు మేరకు పురుడుపోసుకున్న గులాబీజెండా, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అనతి కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు పెడితే అబాసుపాలవుతామన్న భావనతోనే ప్రభుత్వం సాహసం చేయడంలేదని మండిపడ్డారు. ఉద్యమ రథసారధి కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభలో ఏం అద్భుతాలు జరుగుతాయో.., గులాబీ బాస్ ఏం ప్రసంగిస్తాడోనని ప్రపంచమంతా ఎల్కతుర్తి సభ వైపే ఉరకలేత్తే ఉత్సాహంతో ఎదురు చూస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.

## లింగపల్లి రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్18(తెలుగు వెలుగు):** హైదరాబాద్ మహానగరంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మత్తు పదార్థాలు పోలీసుల రైడులో దొరుకుతూనే ఉన్నాయి. తాజాగా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మరోసారి గంజాయి స్మగ్లింగ్ ఘటన చోటు చేసుకుంది. గంజాయి సరఫరాకు రైలు మార్గాన్ని ఎంచుకున్న ముఠా అనుమానిత ప్రవర్తనతో పోలీసులకి చిక్కింది. తనిఖీల్లో భాగంగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఉన్న ఓ బ్యాగుపై అధికారులు దృష్టి సారించారు.ఆ బ్యాగు పరిశీలన చేయగా.. అందులో 13 ప్యాకెట్లుగా ప్యాక్ చేసిన 12 కిలోల గంజాయి ఉన్నట్లు- రైల్వే పోలీసులు గుర్తించారు. ఇది సుమారు రూ. 6 లక్షల విలువచేసే గంజాయిగా అధికారులు తెలిపారు. దీనితో ఇప్పుడు ఈ బ్యాగును ఎవరు ఉంచారన్న కోణంలో రైల్వే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో గంజాయి తరలింపుకు రైలు మార్గం ఎక్కువగా ఉపయోగపడుతోందని పోలీసులు భావిస్తున్నారు. నిన్న (గురువారం) కూడా ఇదే తరహాలో దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న సమయంలో, 12 కిలోల గంజాయితో ఓ వ్యక్తిని పట్టు-కున్నారు. పోలీసుల విచారణలో ఒడిశా రాష్ట్రం భరంపురా నుంచి గంజాయి తరలింపుగా ఈ ఘటనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ సమీరా బిసోయ్‌ను కూడా జీఆర్‌పీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనల నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రమాదకర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటు-న్నారు. ప్రతి ప్రయాణికుడు అనుమానాస్పద వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇటు-వంటి అక్రమ కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
19 ఏప్రిల్ 2025



## జర్నలిస్ట్ కేపీని సన్మానించిన యువ నేత ఏపీ మిథున్ రెడ్డి





సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా 2024 25 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి ఉత్తమ జర్నలిస్టు బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డును అందుకున్న షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కెపి)ను మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత ఏపీ మిథున్ రెడ్డి తదితరులు సన్మానించారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని సీనియర్ నాయకుడు పటోళ్ల వెంకటేశ్వర రెడ్డి స్వగృహంలో ఏపీ మిథున్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, విక్రమ్ రెడ్డి, మైనార్టీ సీనియర్ నేత జమ్రుద్ ఖాన్ తదితరులు జర్నలిస్టు కేపీని సన్మానించి అభినందనలు తెలియజేశారు. జర్నలిజన్లో గొప్ప విలువలతో సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందిస్తూ ఎన్నో మన్ననలు పొందాలని భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఏపీ మిథున్ రెడ్డి ఆకాంక్షించారు.

### రాజ్యసభకు అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రవిడ్?



సెలబ్రిటీల గ్లామర్ను పార్టీ కోసం ఉపయోగించుకోవాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయి. కర్ణాటక నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ తరఫున టీమిండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే, ఖర్గే, షర్మిలను కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపించాలని హస్తం పార్టీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అలాగే, బీజేపీ తరఫున మాజీ క్రికెటర్ రాహుల్ ద్రావిడ్ను ఎంపిక చేయనున్నట్లు టాక్.

## నారాయణ మూర్తి మనవడికి రూ.3.3కోట్ల డివిడెండ్



ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నారాయణ మూర్తి మనవడు ఏకగ్రహ్ రోహన్ మూర్తి 2025 ఆర్థిక సంవత్సరానికి రూ.3.3 కోట్ల డివిడెండ్ అందుకున్నారు. 2023లో రోహన్ జన్మించినప్పుడు బహుమతిగా రూ.240కోట్లు విలువ గల 15లక్షల షేర్లను నారాయణ మూర్తి ఇచ్చారు. దీంతో యంగ్ మిలియనీర్ ఏకగ్రహ్ అవతరించారు. కాగా ఈ షేర్లకు గతేడాది రూ.7.35కోట్ల డివిడెండ్ అందుకున్నారు. ఇప్పటి వరకూ ఈ షేర్లపై మొత్తంగా రూ.10.65కోట్ల డివిడెండ్ అందుకున్నారు.

## జింకల వేటలో హైదరాబాద్ బడాబాబుల కొడుకులు

హైదరాబాద్ నుండి కర్నూలు వెళ్లి కృష్ణ జింకలను వేటాడుతున్న వైనం తమ కొడుకులను కాపాడుకునేందుకు, పైఅధికారుల మీద ఒత్తిడి తెచ్చి కేసులు నమోదు కాకుండా ఆపుతున్న బడాబాబులు కేవలం గత మార్చి నెలలోనే ఆదోని, ఆలూరు, మంత్రాలయం ప్రాంతాల్లో పొలాల్లో తిరిగే 12 జింకలు కాల్చినట్టుగా గుర్తించిన స్థానిక పోలీసులు వేటగాళ్లంతా హైదరాబాద్ నుండి వచ్చారని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల కేసు నమోదు చేయని స్థానిక పోలీసులు



### ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా

## గుమ్మడిదలలో రిలే నిరాహారదీక్షలు



**గుమ్మడిదల:** రిలే నిరాహార దీక్షలో గుమ్మడిదల ప్రముకులు మాజీజెడ్పిటిసి కుమార్ గౌడ్, రైతునాయకులు అమ్మగారి సదానంద రెడ్డి,మద్దిబాల్రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పోచుగారిమోహన్ రెడ్డి, కొత్తపల్లిమల్లేష్ గౌడ్, రిలేనిరాహారదీక్షలో కూర్చున్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్-నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 73వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షలలో పాల్గొంటూ తమ నిరసనను తెలిపుతున్నారు.నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిమ్ములనరసింహారెడ్డి, మందభాస్కర్ రెడ్డి, జగ్గారెడ్డిబాల్ రెడ్డి,సూర్యనారాయణ, కాలకంటిబాల్ రెడ్డి, ఆంజనేయులుయాదవ్, ఉదయ్ కుమార్, మద్దిమోహన్ రెడ్డి,ఆయుబ్, నర్సింలు,బక్కసత్యనారాయణ,మండల జేఏసీ నాయకులుపాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు సహాయం అందజేస్తున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్



నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో దహన సంస్కరణ నిమిత్తం ఏకే ఫౌండేషన్ షేక్ అబ్దుల్ ఖదీర్ తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. రామచంద్రపురం మండలం భారతి నగర్ డివిజన్ ముంబై కాలనీ లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన సురకంటి బాలరాజు పేదరికంతో బతుకుతున్నారు. గురువారం రాత్రి పని నుంచి ఇంటికి వస్తున్నప్పుడు కాళ్లు జారి కిందపడి నెత్తికి గాయం తగలడంతో మృతి చెందడం జరిగింది. బాలరాజు కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో దహన సంస్కారాల నిమిత్తం సహాయం చేయాలని కోరగా తన వంతు సహాయంగా బాలరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఖదీర్ మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకతీతంగా నిరుపేదలకు ఎల్లవేళల తన వంతు సహాయం, సహకారాలు ఉంటాయి అన్నారు. ఎవరికైనా ఇబ్బందులు తలెత్తుతే తన దృష్టికి తీసుకు వస్తే తన వంతు సహాయం,సహకారాలు అందిస్తానన్నారు.

## కార్పొరేట్ కరికశత్వం పిల్లల ప్రాణాలను లెక్కచేయని నారాయణ



**తెలంగాణ తెలుగు వెలుగు శేరిలింగంపల్లి:** నారాయణ మాదాపూర్ వాల్మీకి భవన్ లో విద్యార్థులు హాలిడేస్ ఇవ్వకపోతే సూసైడ్ చేసుకుంటామని 100 కి ఫోన్ చేసి వాళ్ళ బాధ వెళ్ళ భుచ్చుకున్న పట్టించుకోని యాజమాన్యం.గత ఐదురోజుల క్రితం ఏఐఎఫ్డిఎస్ మరియు పిఎస్ఎఫ్ఐ ఆద్వర్యం లో హాలిడేస్ కావాలని విద్యార్థులు ప్రత్యక్షంగా నినాదాలు ఇస్తూ నిరసన తెలియడం జరిగింది మళ్ళీ నిన్న కూడా విద్యార్థులు క్లాసులు బైకాట్ చేసి 3 గంటల పాటు హాలిడేస్ కావాలని నిరసన తెలియడం జరిగింది గత వారం రోజులుగా రేపు హాలిడేస్ ప్రకటిస్తాం అని విద్యార్థి సంఘాల మాటలు కూడా వినకుండా కాలయాపన చేస్తున్న విద్యార్థులు చదువుల చట్రం పడేసి తీవ్ర మనోవేదన గురించేస్తున్నారు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ మార్చి 30 తరువాత హాలిడేస్ ప్రకటించిన నారాయణ యాజమాన్య తమ సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఇబ్బంది పెడుతున్నారు తాజాగా నిన్న విద్యార్థులు చేసిన పోరాటం సద్దుమనచడం కోసం నారాయణ వాల్మీకి భవన్ ప్రిన్సిపాల్ భాను వర్ధన్ ఏజిఎం ఉపేందర్ రెడ్డి హాలిడేస్ ఇస్తామని హామీ ఇచ్చారు. నిన్న ఇచ్చిన ఇచ్చి ఇప్పటివరకు పిల్లలని పంపియాక పోవడం అది తెలుసుకొని వెళ్ళిన ఏఐఎఫ్డిఎస్ బృందం యాజమాన్యం తో మాట్లాడుతుండగా పోలీస్ అధికారి వచ్చి విద్యార్థులు 100 కి కాల్ చేసి సూసైడ్ చేసుకుంటాం అని చెప్పున్నారు మాదాపూర్ పోలీస్ అధికారులు రావడం జరిగింది అయిన విద్యార్థులను పంపిస్తాం అని చెప్పడం లేదు రిజల్ట్ ముందు రోజు పంపిస్తాం అని కర్కశంగా ప్రవర్తిస్తున్నారు. ఏ ఒక విద్యార్థికి హాని జరిగిన విద్యార్థి విద్యార్థి ఊరుకోవని వెనువెంటనే విద్యార్థులకు హాలిడేస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కవిత మరి కేంద్రంపై పోరాటం చేయరా?



బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించిన కవిత.. ఈ వ్యవహారం కేంద్రం పరిధిలోకి వెళ్ళగానే సైలెంట్ అయిపోయారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఇప్పుడు రిజర్వేషన్ల పెంపు కేంద్రం చేతుల్లోనే ఉంది. కేంద్రం ఈ అంశంపై ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించకుండా నాన్చుతోంది. అయినా.. బీసీల కోసం ఉద్యమం చేపడుతున్నానన్న కవిత.. కేంద్రంపై పోరాటానికి సంకోచిస్తున్నారు.అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి.. ఢిల్లీలో బీసీ సంఘాలు చేపట్టిన దీక్షలో పాల్గొన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని కేంద్రాన్ని ఢిల్లీ వేదికగా డిమాండ్ చేశారు. పీసీసీ కార్యవర్గం అంతా ఈ దీక్షలో భాగస్వామ్యం అయింది. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం హడావిడిగా ఢిల్లీలో దీక్షలు చేపట్టిన కవిత.. బీసీ రిజర్వేషన్ బిల్లుపై మాత్రం కేంద్రంపై పోరాటానికి వెనుకంజ వేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడినట్టు చేసిన కవిత ఇదే అంశంలో కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదన్నది కాంగ్రెస్ వర్గాల ప్రశ్న. అయితే , కేంద్రంపై గట్టిగా మాట్లాడితే లిక్కర్ స్కామ్ కేసును మళ్లీ తిరగదోడుతారని భయంతోనే కవిత మౌనం వహిస్తున్నారని విమర్శిస్తున్నారు హస్తం పార్టీ నేతలు. ఈ వాదనను తిప్పికోట్టాలంటే కేంద్రంపై బీసీ రిజర్వేషన్ల కోసం ఒత్తిడి పెంచే కార్యాచరణ అయినా కవిత ప్రకటించాల్సింది..మరి కవిత ఏం చేస్తారో

## అర్హులైన యూనివర్సిటీ కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో అన్ని అర్హతలు ఉండి దశాబ్దకాలంపైగా బోధన కొనసాగిస్తున్న కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృద్వి, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) కె.యు. అధ్యక్షులు బి.బాలక్రిష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కాంపాటి పృద్వి, బి.నరసింహారావు లు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీలో బోధిస్తున్న కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు భరోసాతో కూడిన భద్రత కల్పిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీ.వో.నెంబర్ 21 తీసుకువచ్చి యూనివర్సిటీల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకుల వ్యవస్థనే లేకుండా చేస్తామని చెప్పిన కేసీఆర్ పదేళ్లయినా కాంట్రాక్టు వ్యవస్థను రూపుమాపకుండా వారితో ఎట్టి చాకిరి చేయించుకున్నాడని, అదే తరహాలో నేడు రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి కాంట్రాక్టు మరియు పార్ట్ టైం అధ్యాపకులుగా కొనసాగుతున్న వారిని ,వారి కుటుంబాలను శాశ్వతంగా అంధకారంలోకి నెట్టి వేసే కుట్రలకు పాల్పడుతున్నాడని తీవ్రంగా దుయ్యబట్టారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అద్యపకులకు తగిన న్యాయం చేయాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులన్నింటిని రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయాలని,తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకుల పై రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న నిర్లక్ష్య పూరిత నిరంకుశ వైఖరిని వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, గణేష్, సహాయ కార్యదర్శులు యాదగిరి, సాధన, నాయకులు లోకేష్, శ్రీజ, వంశి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థ వర్సెస్ అధికార రాజకీయం!

**తెలంగాణ తెలుగు ప్రతినిధి హైదరాబాదు:** భారత ప్రజాస్వామ్యం ఇప్పుడు క్లిష్ట దశకు చేరుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఏ వ్యవస్థ అధికారాల్లో ఎవరు జోక్యం చేసుకుంటున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. గతంలోనూ ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి కానీ.. చాలా వేగంగా ఆయా వ్యవస్థలు సంయమనం పాటించడంతో పరిస్థితులు చక్కబడ్డాయి. ఈ సారి కూడా అలాగే సర్దుబాటు చేసుకుంటారా లేక సమస్య పెద్దవుతుందా అన్నది హాట్ టాపిక్ అవుతోంది. అయితే ఇలా సర్దుబాటు చేసుకోవడంతోనే సమస్యలు పరిష్కారం కావు.. ఈ వివాదం లేవనెత్తిన అనేక మౌలిక ప్రశ్నలకు సమాధానం దొరకాల్సి ఉంటుంది. **గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పు పై వివాదం..** తమిళనాడు గవర్నర్ వ్యవహారశైలి విషయంలో అక్కడి ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సుప్రీంకోర్టు.. గవర్నర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని తేల్చింది. గవర్నర్ అనుమతి నిరాకరించిన తర్వాత..రెండో సారి అదే బిల్లును అసెంబ్లీ ఆమోదిస్తే గవర్నర్ ఆమోదం అవసరం లేదని..గెజిట్ జారీ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పింది. అయితే ఇక్కడ రాష్ట్రపతికి కూడా సుప్రీంకోర్టు పరిమితులు పెట్టింది. ఏ బిల్లు అయినా మూడు నెలల వరకు మాత్రమే అట్టి పెట్టుకోవాలని .. ఆ లోపు నిర్ణయం తీసుకోకపోతే .. ఆమోదం ఇచ్చినట్లేనని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఇది రాజ్యాంగంలో లేదు.**సుప్రీంకోర్టు పార్లమెంట్ అధికారాల్లో జోక్యం చేసుకుంటోందన్న ఉపరాష్ట్రపతి...** సుప్రీంకోర్టు తీర్పుపై కొన్ని వర్గాల్లో విస్మయం వ్యక్తమయింది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, గవర్నర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. తీర్పు వచ్చిన రోజునే కేరళ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ సుప్రీంకోర్టు తీర్పుపై, బిల్లులను ఆమోదించడానికి గవర్నర్‌కు గడువు విధించడం “అతిగా జోక్యం చేసుకోవడం” అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ కూడా అదే మాట అంటున్నారు. పార్లమెంట్ లో చేయాల్సిన చట్టాలను సుప్రీంకోర్టు తీర్పులుగా చెబుతోందని ఇక పార్లమెంట్ ఎందుకన్నట్లుగా ఆయన మాట్లాడుతున్నారు. బీజేపీ వ్యూహాత్మకంగా.. తమ పార్టీ నేతలతో కాకుండా.. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారితోనే మాట్లాడిస్తోంది. అంటే నేరుగా న్యాయవ్యవస్థతో ఢీకొట్టేందుకు సిద్దమయిందని అనుకోవచ్చు.**రాజ్యాంగం, చట్టాల ప్రకారమే తీర్పులు....** అయితే సుప్రీంకోర్టు పరిధి పూర్తిగా రాజ్యాంగం, చట్టాల ప్రకారం పాలన, నిర్ణయాలు జరుగుతున్నాయా లేదా అన్నదాని వరకే పరిమితం కావాలి. ఫలానా విధంగా చట్టం ఉండాలని నిర్దేశించలేరు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో స్పీకర్ నిర్ణయమే అంతిమం అని ఉంది. సమయం పెట్టలేదు. దాన్ని పార్టీలు ఉపయోగించుకుంటున్నాయి. ఈ విషయంలో పార్లమెంట్ లో చట్టం మార్పు చేయాల్సింది పార్టీలే. సుప్రీంకోర్టు చట్టంలో ఏముందో అంత వరకు మాత్రమే తీర్పులు ఇవ్వగలదు. గవర్నర్లు, రాష్ట్రపతులకు గడువు నిర్దేశించడం కూడా అలాంటిదేనన్న అభిప్రాయం ఉంది.**రెండు వ్యవస్థలపై అనేక ప్రశ్నలు...** ఈ క్రమంలో దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన రెండు వ్యవస్థల తీరుపై ప్రజల్లో అనేక సందేహాలు వస్తున్నాయి. రాజ్యాంగాన్ని దాటి రెండు వ్యవస్థలు ఎందుకు విపరీత నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ఒక వ్యవస్థను..మరో వ్యవస్థ ఎందుకు ప్రశ్నించుకుంటోందని ప్రశ్నిస్తున్నారు. ఈ వివాదం సద్దుమణిగిపోయినా లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం దొరక్కపోవచ్చు.



## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాషాయ జెండా ఎగరడం ఖాయం రవి కుమార్ యాదవ్...

- ఛలో - బస్తీ ఛలో కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా, బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శ్రీ శివ సింగ్ నాయకత్వంలో గోపనపల్లి లోని మంజీరా డైమండ్ హైట్స్ లో స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి గారు పరిసరాలను శుభ్రపరిచి, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు చూపడం, వారి అభివృద్ధికి తోడ్పడడం మా బాధ్యత" అని పేర్కొన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి శ్రీ రవికుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఇంతలా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారే స్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిగొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీకి వెన్నెముకైనా కార్యకర్తలు రాబోయే రోజుల్లో స్థానికంగా ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలు చూశారని, భవిష్యత్తు అంతా మనదేనని అన్నారు ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు ,శివ సింగ్ సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, రంజిత్ పూరి, హనుమంత్ నాయక్,కిషన్ గౌలి, ప్రభాకర్, తిరుపతి, రాజు, గోవింద, మహేష్ , సీనియర్ నాయకురాలు. వరలక్ష్మి ధీరజ్, మంజీర డైమండ్ హైట్స్ వాసులు అతుల్ పీఎల్ రావు, సుమంత్, అర్జున్, వరప్రసాద్, మదన్, క్రాంతి, రఘు, ఉదయలక్ష్మి, శశి, ప్రియ, తులసి, హేమ, శ్రీలక్ష్మి, రజినీ, బీజేపీ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి,పెదపూడిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన







**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అకాడమిక్ ఇయర్ జూన్ లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు కూడా అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పెదపూడి మండలం చింతపల్లిలో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టే రెండు సిసి రోడ్లు,రూ. 7.60 లక్షలతో నిర్మించే నాలుగు గోశాలలు,పశువుల త్రాగు నీరు నిల్వ ఉంచే తొట్టెల నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. గంగ్రేడులో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టే రెండు సిసి రోడ్ల నిర్మాణానికి, 7.25 లక్షల రూపాయలతో నిర్మించే మూడు గోశాలలు, పశువులు త్రాగునీరు ఉంచే తొట్టెలు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కాంద్రేగుల, పుట్టకొండ, శహపురం లంకలో పలు రోడ్ల నిర్మాణానికి, పశువుల తొట్టెల నిర్మాణానికి, శహపురం లో రూ. 20 వ్యయంతో నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం అనపర్తి మండలం రామవరంలో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు, ఊర చెరువులో పూడికతీత, రూ. 18 లక్షలతో నిర్మించే రిటైనింగ్ వాల్ కు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పులగుర్తలో రూ. 26.60 లక్షల రూపాయలతో 8 సిసి రోడ్లకు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేసి రూ. 18.9 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనపర్తి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), అనపర్తి తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపిడివో రామకృష్ణారెడ్డి రామవరం,కుతుకులూరు సర్పంచ్లు గిరడా గంగాభవాని,గొల్లు హేమ తులసి ఎన్డిఏ నేతలు జుత్తుక సూర్యకుమారి,రావాడ నాగు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో జిల్లా బ్యూరో (అనపర్తి):** తల్లికి,బిడ్డకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పౌష్టికాహా రంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెదపూడి మండలం గంగ్రేడులో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు జుత్తుక సూర్యకుమారి, రావాడ నాగు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**తెలుగు వెలుగు(ఎయిర్ గట్ల మండలం)**నిజామాబాద్ జిల్లా... ఈ రోజు ఏర్గట్ల గ్రామానికి చెందిన 4గురికి ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరు ఐన 222000 చెక్కులను గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల ఇంటికి ఇంటికి వెళ్లి అందచేశారు. ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపించుకున్నా వారికి CMRF డబ్బులు వచ్చాయని మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్న నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి, అన్న కృషి వల్ల CMRF వచ్చిందని వీరికి గ్రామా కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మిగిలిన చెక్కులు తొందరలోనే అందరికి వస్తాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గ్రామములో ఎవరైనా వైద్యం టీట్మెంట్ చేపించుకొన్న వారు ఫైల్స్ తీసుక వస్తే CMRF కోసం పంపడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమములో ఏర్గట్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెండ్ల రమేష్, రొక్కెడ సంజీవ్, మునీర్, శ్రీనివాస్ గౌడ్, బిగ్ బాస్, దమ్మన్న శ్రీనివాస్, అంజయ్య,మహేష్, నరసయ్య,వెంకటేష్, లూనా సాయన్న, సాయన్న, జనార్ధన్, గ్రామా కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు1. తమ్మల పండరి 600002. జక్కని నడిపి ముతెన్న 580003.తమ్మల పండరి 44000 4. రెండ్ల రమేష్ 60000

## ప్రైవేటు పనుల్లో గ్రామ పంచాయతీ ట్రాక్టర్

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- పల్లె వనంలో ఉండాల్సిన ట్రాక్టర్ గుత్తేదార్ పనుల్లో బిజీబిజీ
- నిబంధనలకు తూట్లు పొడుస్తున్న అధికారులు





**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఏప్రిల్ :18 బంట్వారం::** గ్రామీణ పల్లెలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వ సంకల్పానికి కొందరు అధికారులు ప్రైవేటు వ్యక్తుల రాజకీయ నాయకులతో చేతులు కలిపి పల్లె ప్రకృతికి వాడాల్సిన నీరును ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించడంతోపాటు , హరితహారం, పల్లె ప్రకృతి వనం లాంటి మొక్కలకు ట్రాక్టర్ ద్వారా నీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన డాక్టర్లను నేడు గ్రామపంచాయతీ అధికారులు ప్రైవేటు వ్యక్తుల పన్నుల్లో ట్రాక్టర్లను బిజీగా ఉంచుతున్నారు. గ్రామపంచాయతీ నిధులతో కొన్న ట్రాక్టరే కదా అని కొందరు తమ సొంత ట్రాక్టర్ లా భావిస్తున్నట్లుంది. మేము ఏం చేసినా నడుస్తుంది అనే కొందరు అధికారులు ప్రభుత్వ నిబంధనలకు తోట్లు పొడుస్తున్నారు. ప్రైవేటు పనులకు వినియోగించి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారి పనుల్లో బిజీ ఉన్న ఘటన శుక్రవారం నాడు వికారాబాద్ మండలంలో చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని సిద్ధలూరు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ప్రైవేటు వ్యక్తుల పనుల్లో ఇష్టారాజ్యంగా మారింది. సిద్ధలూరు గ్రామానికి చెందిన ప్రైవేటు పట్టా భూముల్లో నిర్మిస్తున్న పహారి గోడకు నీరు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్న అధికారులు. ప్రైవేటు వ్యక్తుల నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్ అంత గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో మోస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. జిల్లా కేంద్రానికి కూత పెట్టు దూరంలో ఈ తంతు జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు వివరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామపంచాయతీ నిధులనుంచి నెలవారీగా ఈఎంఐ రూపంలో లోన్ చెల్లిస్తుంటే సిద్ధలూరు గ్రామపంచాయతీ ట్రాక్టర్ మాత్రం బయట ప్రైవేటు కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోయారు. ఖర్చు ఏమో గ్రామపంచాయతీది లబ్ధి మాత్రం ప్రైవేటు వ్యక్తులది. ఈ విషయంలో ఉన్నత అధికారులు వెంటనే స్పందించి బాధ్యుతులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రసన్నకుమార్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ గ్రామపంచాయతీ ట్రాక్టర్ ప్రైవేటు వ్యక్తుల పనులకు వాడుతున్నారని మా దృష్టికి రావడం జరిగిందని ప్రసన్నకుమార్ అన్నారు. మా దృష్టికి రాకుండా ఇదంతా జరిగిందని ప్రసన్నకుమార్ తెలిపారు. ప్రైవేటు పనుల్లో వాడిన గ్రామ పంచాయతీ ఉద్యోగి మహేందర్ పై చట్టరీత చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: మనోజ్ రెడ్డి

**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**పెదపూడి మండలంలోని 18 గ్రామాల్లో మే 5వ తేదీ లోపు గ్రామ,మండల కమిటీలు ఏర్పాటు చేసుకుని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి కోరారు. శుక్రవారం అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడలో నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు జుత్తుక కృష్ణ అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు, పార్టీ సభ్యత్వం కార్డుల పంపిణీ పై చర్చించడం జరిగింది. ముఖ్య అతిధి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జుత్తుక సూర్య కుమారి, క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జులు ,యూనిట్ ఇన్చార్జులు పాల్గొనగా మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో గొల్లల మామిడాడ గ్రామ కమిటీ అధ్యక్షునిగా తమలంపూడి శివరామా రెడ్డి, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా మద్దిపూడి సూర్యనారాయణను ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో సానా నాని, చింతపల్లి బాబు,శహపురం చినబాబు,పెండెం అప్పన్న, అచ్యుత్రయపురం చౌదరి,పలివెల బుజ్జి, వీరభద్రం, రాంబాబు తదితరులు ఉన్నారు.



## పశువులకు గాలికుంటూ టీకాలు వేయించుకోవాలని పశు వైద్యాధికారి మనసారెడ్డి తెలిపారు



**తెలుగు వెలుగు ఏప్రిల్ 18శంకర్ పల్లి:** శుక్రవారం శంకర్ పల్లి మండలంలోని మోకిలలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చేనెల 14వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గాలికుంటు టీకాలు వేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పశువులకు టీకాలు వేయించుకోవాలని కోరారు

## జెరూసలేం ప్రేయర్ చర్చ్‌లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** గుడ్ ఫ్రైడే సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ శంషుగూడ లోని జెరూసలేం ప్రేయర్ చర్చ్ లో పోస్టర్ రాజు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థనలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరయ్యారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాం ఏర్పాటు



**రాయికల్ ఏప్రిల్ 18:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధిలోని రామాజిపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి డైరెక్టర్లు బోడ భూమారాజం, గుండ నరేష్ రామాజిపేట్ మాజీ సర్పంచ్ బెజ్జంకి రమాదేవి మోహన్ మాజీ ఉప సర్పంచ్ జకీలేటి హరీష్ రావు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మూటపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం ,మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ కాటుపెల్లి రాజశేఖర్ వడ్డెర కాలనీ మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల నర్సయ్య మరియు ఇంచార్జ్ సీఈఓ కటుకం జగదీశ్ సెంటర్ ఇంచార్జి గుగ్గిల్ల సురేష్,పల్లికొండ మహేష్ మరియు సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## బోడుప్పల్‌లో రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ అవిష్కరణ

**మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్,ఏప్రిల్ 18:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతులమీదుగా ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్‌లా జరగబోయే రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ అవిష్కరణ బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మీసాల క్రిష్ణ,పార్టీ సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, కె.రామచంద్ర రెడ్డి,శ్రీధర్ గౌడ్,చంటి శ్రీనివాస్ ,రాజిరెడ్డి,దుర్గపు క్రిష్ణ గౌడ్ ,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ కార్యదర్శులు ,యువజన విభాగం నాయకులు సామల మనోహర్ ,వినయ్,సంతోష్ ,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## మంథని ప్రముఖ పాత్రికేయుడు జన్మదిన వేడుక



**మంథని:** మంథని ప్రాంతంలో సీనియర్ జర్నలిస్టుగా సేవల ందిస్తున్న పిఎస్ అశోకన్ జన్మదిన వేడుక మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరు శ్రీనివాస్, కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ అశోకన్ గత మూడు దశాబ్దాలుగా విద్యా సంస్థను ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థిని విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దారన్నారు. అలాగే పాత్రికేయ రంగంలో ప్రజలకు ఉపయోగకరమైన కథనాలు రాస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, వారు కొనియాడారు. ఈ సందర్భంగా సభ్యులు అశోకన్ కు శు భాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. సీనియర్ పాత్రికేయులుగా ఆయన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. చేరాల రవీందర్, మంథని లక్ష్మణ్, నాంపల్లి శ్రీనివాస్, తాటి వాసు గౌడ్, ఏగోలపు సంతోష్ గౌడ్, మాదేశి శ్రావణ్ కుమార్, ఆర్ల సదానందం, ఆకుల వేణు పటేల్, మహా వాది సతీష్ కుమార్, రామడుగు సాయి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మట్టి రవాణాను అడ్డుకున్న శంకరంపల్లి గ్రామస్తులు



**కాటారం :** శంకరాంపల్లి సమీపంలోని పంట భూముల నుంచి పరిమితికి మించి అక్రమంగా మట్టిని టిప్పర్లలో తరలిస్తుండగా గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. దీంతో సమీపంలోని పొలాలకు నీళ్లందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి విస్తరణ పనుల కోసం కాంట్రాక్టర్లు అక్రమంగా మట్టిని తరలిస్తున్నా పట్టించుకోకపోతున్న అధికారులు అని ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాలతో ఏర్పడిన గుంతలతో వానాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం గ్రామంలో సీసీ రోడ్లు దెబ్బతింటున్నాయని ఆరోపిస్తున్నారు. అధికారులు మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో రైతులు మహేష్, శ్రీకాంత్, చంద్రయ్య, రాజబాపు, సంతోష్, వెంకటస్వామి, సమ్మయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

**జైపూర్:** గంజాయి కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు జైపూర్ పోలీసులు తెలిపారు. శుక్రవారం ఏసీపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఏసిపి వెంకటేశ్వర్లు కేసు వివరాలు వెల్లడించారు. వేలాలకు చెందిన సాయి కార్తీక్, ప్యాగ శేఖర్,కిష్టాపూర్ కు చెందిన సుందిళ్ల సంపత్ అనే ముగ్గురు వ్యక్తులు వారి మోటర్ సైకిళ్లపై ఆసిఫాబాద్ ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కొనుక్కుని, కొంతమేర గంజాయిని తాగి, మిగతాది చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి, చుట్టుప్రక్కల ప్రాంతల వారికి, వేలాల ఇసుక క్వారీ వద్ద విక్రయిస్తున్నట్లు వివరాలు వెల్లడించారు. వారిని అదుపులోకి తీసుకొని, వారి నుండి 290 గ్రాముల గంజాయిని ,రెండు మోటార్ సైకిళ్ళు రెండు సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీధర్ రెండవ ఎస్ఐ రామలక్ష్మి తో కలిసి కేసు విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వేణు చందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలు ఎమ్మెల్యే అనుచరులవే...విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి...

● ఎమ్మెల్యేకు కాంగ్రెస్ యువనేత యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రజావాణి కార్యక్రమం వచ్చిందంటే కాంగ్రెస్ నాయకులు ఎగేసుకుని వెళ్లి ఇండ్లు కట్టే వాళ్లపై ఫిర్యాదులు చేసి లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, లేదంటే కూల్చివేయిస్తున్నారని, ఇదంతా అధికారుల ప్రోద్బలంతో నడుస్తోందన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలు అవాస్తవమని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది స్వయంగా కూకట్పల్లి ఎమ్మెల్యేనేనని, దొంగే దొంగా... దొంగా...!అని అరిచినట్లు ఉందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అనుచరుల అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేయడానికి వెళితే ఎమ్మెల్యే బతిమిలాడి వెనక్కు వచ్చేయమని ప్రాధేయపడటం సిగ్గుచేటు అన్నారు. బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే అనుచరులైన సతీష్ అరోరా, డేవిడ్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిలు అక్రమ నిర్మాణాలను కడుతున్నారని, వాళ్లపై ఫిర్యాదులు వెళ్లేసరికి, పుండు మీద కారం చల్లినట్లు కాగానే అక్రమంగా నిర్మించిన భవనాలను అధికారులు సీజ్ చేస్తున్నారని, లేదంటే అడిగినంత లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారని, అధికారులు కూడా కుమ్మక్కై అయ్యారని లేనిపోని మాటలు ఎమ్మెల్యేకు చెప్పి ఎక్కించి, ఎమ్మెల్యేను ఉసిగొలిపారని తీవ్రంగా విమర్శించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నవాళ్లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించింది ఎవరో ప్రజలకు తెలుసు అన్నారు.



## పట్టుబడ్డ అంతర్ రాష్ట్ర ఏటీఎం దొంగలు



**పెద్దపల్లి:** సులభంగా డబ్బులు సంపాదించాలని ఆరుగురు సభ్యులతో ఒక టీం గా ఏర్పడి రాజస్థాన్ నుండి మధ్యప్రదేశ్ మహారాష్ట్ర రాష్ట్రాలలో తిరుగుతూ పెట్రో కంపెనీకి చెందిన ఏటీఎం లను గుర్తించి వాటి ద్వారా దొంగతనాలు చేస్తు , తెలంగాణ కి చేరుకొని ఏటీఎం దొంగతనం చేసిన రాజస్థాన్ కి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగినది.ఏప్రిల్ 15 న ఉదయం 5.28 గంటలకు పెద్దపల్లి కునారం క్రాస్ రోడ్ వద్ద గల ఎస్బిఐ బ్రాంచ్ ఏటీఎం నందు గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం మిషన్ ను తెరిచారనీ, ముంబాయి లో గల సెక్యూరిటీ విభాగం సంబంధిత బ్యాంక్ కు సమాచారం ఇవ్వగా ఎస్బిఐ ఏటీఎం చానెల్ ఎగ్జుక్యూటివ్/పిర్యాది అయిన నలుమంచు రజినీకాంత్ ఆర్/ఓ రంగంపల్లి, పెద్దపల్లి, తోటి సిబ్బంది వారు ఉదయం 6.30 గంటలకు అట్టి ఏటీఎం వద్దకు చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండి ఏటీఎం క్యాబిన్ నుండి బయటకు పారిపోయినారని. సీసీ కెమెరాల ద్వారా గుర్తించగా అట్టి ఇద్దరు వ్యక్తులు ఏటీఎం మిషన్ ఫ్రంట్ డోర్ ను ఓపెన్ చేసి యధావిధిగా మళ్లీ క్లోజ్ చేసినారని మిషన్ నందు డబ్బులు పోలేదని దరఖాస్తు ఇవ్వగా ఇట్టి దరఖాస్తుపై ఎస్సై, లక్ష్మణ్ రావు కేసు నమోదు చేయనైనది. ఆ తర్వాత కేసు దర్యాప్తులో భాగంగా అట్టి ఏటీఎం నందు పుట్ట శివ కుమార్ ఎస్ /ఓ కనుకయ్య, 30 సం" రాజాపూర్, ప్రస్తుత నివాసం: శాంతినగర్, పెద్దపల్లి అనునతను 500 రూపాయలు విత్ డ్రా చేయగా డబ్బులు రాలేదని. కానీ అతని బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు కట్ అయినవని తెలిసింది దానితో అట్టి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తుల ఏటీఎం ఫ్రంట్ డోర్ ను ఓపెన్ చేసి డబ్బులు బయటకు రాకుండ చేసి అట్టి డబ్బులను వారు దొంగలించినట్లు గుర్తించడం జరిగింది. నిందితుల వివరములు:1. సిద్దిక్ ఖాన్, తండ్రి పేరు: జహ్రూ ఖాన్(34) రాజస్థాన్ రాష్ట్రం2. ఆరిఫ్ ఖాన్, తండ్రి పేరు: జహ్రూ ఖాన్, రాజస్థాన్ రాష్ట్రం అనుమానితుల నుండి ఒక %ు% ఆకారపు కీ, ఐదు ప్లాస్టర్స్, నాలుగు చిన్న రేకు ముక్కలు,ఒక కట్టర్, రెండు సెల్ ఫోన్లు,ఒక 500 /- రూపాయల రికవరి చేశారు.

## ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవం

● నెట్టెంపాడ్,నాగర్ దొడ్డి గ్రామంలో,ఐకేపీ సెంటర్ ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపీ ఆలయ కమిటీ చెర్మన్ కే.వెంకట్రామి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పటేల్ భీంరెడ్డి

**గద్వాల/ధరూర్:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండల పరిధిలోని నెట్టెంపాడ్, నాగర్ దొడ్డి గ్రామం నందు ఐకేపీ సెంటర్ ను ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపీ,ఆలయ కమిటీ ఛైర్మెన్ కే.వెంకట్రామి రెడ్డి,మరియు పార్టీ సీనియర్ నాయకులు పటేల్ భీంరెడ్డి,మరియు మహిళా సంఘం సభ్యులు మరియు ఐకేపీ సభ్యులు మరియు పార్టీ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రతి సంవత్సరం లాగా నెట్టెంపాడ్ మరియు నాగర్ దొడ్డి గ్రామ ప్రజలు వరి ధాన్యం బాగా అరబెట్టి సుబ్రాంగా చేసి ధాన్యం ఐకేపీ సెంటర్ కు తీసుకొని రావాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు,ఫాతిమా,బషీర్,ఉప సర్పంచ్ మహేశ్వరీ,ఎంపీటీ, మరియు వార్డు మెంబెర్స్,గ్రామ పెద్దలు గ్రామ యువత,రెండు గ్రామలా రైతులు పాల్గొన్నారు.



## సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు వాటర్ బాటిల్ల పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నగరానికి అవార్డులు తీసుకురావడంలో వారి పాత్ర కీలకమని సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు పేర్కొన్నారు. సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద డివిజన్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు వాటర్ బాటిల్స్ ను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజం నిద్రలేవకముందే నగరంలో ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్య పారిశుద్ధ పరిరక్షణలో నిత్యం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పారిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. పారిశుద్ధ నిర్వహణ పరిశుభ్రతలో కార్మికుల పనితీరు గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామ్మోహన్ రావు, సలహాదారులు మహేష్ గౌడ్, సభ్యులు సాయి, సుహాస్, నరేష్, జర్నలిస్టులు నాగరాజు యాదవ్, ఎల్లకొండ జయకుమార్ గుప్తా, హరి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్

● వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీంనగర్:** రైతుల సంక్షేమానికి కట్టుబడటమే కాకుండా వారికి మరింత మేలు చేయాలన్న కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట, కొత్తపల్లి, నుస్తులాపూర్, నల్లగొండ, మక్తపల్లి,బాలయ్యపల్లి,పర్లపల్లి, మొగిలిపాలెం, నర్సింగాపూర్, పోలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల, గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు. ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా రెండు లక్షల వరకు గల రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కిందన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,300 చెల్లించి కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, దొడ్డు వడ్లకు రూపాయలు 2320 ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వ్యాపారులకు కాకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, నోముల అనిల్,ఎలుక రాజు, గోదారి తిరుపతి, పొన్నాల చిరంజీవి, మార్క నర్సయ్య, పెంట వినోద్ కుమార్, చిట్టి బాబు, కె.సంపత్, జొన్నవగడ్డ లింగయ్య, చిరుతల శ్రీధర్, గట్టు మల్లేశం, దుబ్బాల నర్సయ్య, తూముల శ్రీనివాస్, ఎస్,తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాగుంట గ్రామానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు రాక

● ఏప్రిల్ 27వ తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ

**గద్వాల/కేటిదొడ్డి:** డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఎం.ఆర్.పి.ఎస్.నాయకులు,గ్రామ ప్రజలు సమక్షంలో విడుదల చేయడం జరిగింది.పోగుల రాజేష్ మాదిగ.ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, జోగులాంబ గద్వాల జిల్లా.కేటిదొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్.బిఆర్.అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈనెల 27వ తేదీన ఆదివారం పాగుంట గ్రామానికి విచ్చేస్తున్నట్లు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ తెలిపారు.కావున జిల్లాలోని ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల నాయకులు మందకృష్ణ మాదిగ అభిమానులు అట్టి కార్యక్రమంలో పాల్గొని భారీ ఎత్తున విజయవంతం చేయాలని కోరుతున్నాం.సమావేశంలో ఎం.ఈ. ఎఫ్.నాయకులు డ్యామ్ వెంకటన్న, ఎం.ఆర్.పి.ఎస్.జిల్లా నాయకులు అడ్డాకుల మోషన్న,కన్నా,జిల్లా కో - కన్వీనర్ బండారి డేవిడ్,కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె, జంబయ్య,సీనియర్ నాయకులు కర్ణప్ప,రంగస్వామి,పాగుంట అధ్యక్షులు డి.ఆంజనేయులు. నరసింహులు,వెంకటప్ప,గోపాల్, గోవిందు,గిరెప, రాజు, నారాయణ,దాదాపీర్, రంగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ..

● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు



**రామగిరి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం ముందు అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ప్లినరి పోస్టర్ ఆవిష్కరణ నాయకులు మాట్లాడుతూ తేదీ 21-ఏప్రి ల్ సోమవారం న సికింద్రాబాద్ సీతాఫల్మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ సమావేశము నిర్వహించనున్నారు ఈ సమావేశము ఉదయము 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడును ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా లోని తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్దఎత్తున తరలివచ్చి ప్లీనరీ సమావేశాన్ని విజయ మంతాం చేయగలరు ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను ప్రజా ప్రభుత్వము వెంటనే అమలు పరచాలని కోరుచున్నాము ఉద్యమకారులకు 250 గజాల స్థలము , 25 వేల రూపాయల పెన్షన్ ,సంక్షేమ బోర్డు ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వగలరని ప్రభుత్వాన్ని కోరడంకోసం ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి కధార కళాధర్ రెడ్డి ఉత్తర తెలంగాణ పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ ,తొగరి స్వామి కొవ్వూరి బానేష్ సముద్రాల తిరుపతి ఆరెంల ప్రకాశ్ విష్ణు భక్తుల సారయ్య సిద్ధం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నాయుడు కుండ బిర్యాని రెస్టారెంట్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**హనుమకొండ, ఏప్రిల్ 18:** హనుమకొండ, సుబేదారిలోని నాయుడు కుండ బిర్యాని రెస్టారెంట్ 36వ బ్రాంచ్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ...వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చునని అన్నారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో భాగంగా వారంలో ఒక సారైనా కుటుంబంతో కలిసి రెస్టారెంట్ కు వస్తారని, వారిని దృష్టి లో ఉంచుకుని నాణ్యమైన రుచికరమైన భోజన సేవలు కల్పించాలన్నారు. అలాగే రెస్టారెంట్ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్‌లో విజయవంతంగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...

- నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరి సహకారం వల్లనే విజయవంతంగా సాగింది
- త్వరలో నియోజకవర్గ స్థాయి ముగింపు సమావేశం జరగనుంది
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 18:** కరీంనగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర విజయవంతం అయ్యిందని ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.భగతనగర్ భగత్ సింగ్ కూడలి నుండి ప్రారంభమైన పాదయాత్ర డివిజన్ల మీదుగా వరకు కొనసాగింది. అందరితో ప్రతిజ్ఞ చేపించిన అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్,రాజ్యాంగం మూడు చేతిలో పట్టుకొని ప్రతి రోజు అన్ని ప్రాంతాలలో పాదయాత్ర చేశామని సూర్య చంద్రులున్నంత వరకు ప్రజలు వీరి యొక్క గొప్పతనం,ప్రాధాన్యత గురించి తెలుసుకుంటూనే ఉండాలని భావితరాలకు వీరిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ వీరి యొక్క ప్రాధాన్యత తగ్గించాలని రాజ్యాంగం మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.గత పదిహేను రోజులుగా కరీంనగర్ లోని అన్ని ప్రాంతాల నాయకుల,కార్యకర్తల మరియు ప్రజల సహకారంతో ఈ పాదయాత్ర విజయవంతంగా సాగిందని ఈ పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే నియోజక వర్గ స్థాయి పాదయాత్ర ముగింపు విజయవంత సభ జరుగుతుందని ఆతర్వాత అన్ని నియోజకవర్గాల వారితో కరీంనగర్ జిల్లాసభ చివరగా హైదరాబాదులో అన్ని జిల్లాల వారితో విజయవంత రాష్ట్ర సభ జరుగుతుందని తెలిపారు.ఈ పాదయాత్రలో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, దన్న సింగ్,గడ్డం విలాస్ రెడ్డి,ఆకుల నర్సయ్య,మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కరివి అరుణ్ కుమార్, ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వాడే వెంకట్ రెడ్డి,నెల్లి నర్సయ్య, రమణారెడ్డి,ములుగు ప్రకాష్,నయీమ్, అబ్దుల్ రహమాన్,లయాక్,పోరండ్ల రమేష్ వర ప్రసాద్,నాగుల సతీష్,వంగల విద్యాసాగర్,రాజా గౌడ్,రవి కుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారులు ప్లీనరీ విజయవంతం చేయండి

- ఈ నెల 21న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్, ఏప్రిల్ 18:** జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారులు ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల పోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్,మహబూబాబాద్ జిల్లా చైర్మన్,ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి చల్లా వెంకన్న మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా 2001 నుండి 2 జూన్ 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం వరకు అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, దేశ స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చినట్లుగా తెలంగాణ స్వాతంత్ర సమర యోధులకు పెన్షన్ మంజూరు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా రుణాలు అందించాలని,ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల లో తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, ఈ డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమ కారులు ఈనెల 21 వ తేదీన హైదరాబాదుకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి,ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి చల్ల వెంకటేశ్వర్లు, కేసముద్రం మండల అధ్యక్షులు చాగంటి కిషన్, సీనియర్ ఉద్యమ కారులు హనుమంతు, గుజ్జునూరు వెంకన్న, నాగెల్లి వెంకన్న, మోడెమ్ వెంకటేశ్వర్లు, భీమన పల్లి యాదగిరి, కాసం ఉప్పల్ రెడ్డి, ఆవుల లింగయ్య, రచ్చ చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు .



# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన



**బయ్యారం, ఏప్రిల్ 18:** వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో ముస్లింలు,మైనారిటీ సంఘాలు శుక్రవారం శాంతియుత నిరసనలు తెలిపాయి.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు.ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించి సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వక్ఫ్ బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది, దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొంది. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని నాశనం చేస్తుందని,వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని వారు ఆరోపించారు. సవరించిన వక్ఫ్ చట్టంలోని అతిపెద్ద నిబంధన ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో, చేర్చడంపై ప్రధానంగా ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ చర్య వలన ముస్లింలు తమ మతాన్ని ఆచరించే స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వారు ఆరోపిస్తున్నారు. ఇదే విషయం సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ షరీఫ్, షేక్ బాబా, షేక్ ఖాసిం పీరా, షేక్. జిలాని, షేక్ యాకుబ్ పాష, షేక్ యాకుబ్ పాషా, షబ్బీరుద్దీన్, మహమ్మద్ గౌస్, షేక్ బడా సయ్యద్, మహమ్మద్ సలీం, షేక్ లతీఫ్, సయ్యద్ మౌలా, జహంగీర్ తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**హనుమకొండ, ఏప్రిల్ 18:** జి డబ్ల్యు ఎం సి పరిధిలోని 11వ డివిజన్ షాలిమార్ హొటల్ లైన్ లో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి రూ. 15 లక్షల రూపాయల విలువ గల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయముతో ఉందని స్పష్టం చేశారు.

# సీతారామా ప్రాజెక్ట్ జల సాధన కోసం ఉద్యమిస్తాం

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర



**గార్ల, ఏప్రిల్ 18:** సీతారామ ప్రాజెక్ట్ మొదటి ప్రతిపాదనలకు అనుగుణంగా బాధిత ప్రాంతాలకు నీళు వచ్చే విధంగా సీతారామ ప్రాజెక్ట్ జల సాధన కోసం ఉద్యమిస్తామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వెల్లడించారు. ఈ మేరకు గార్ల మండల అఖిలపక్ష నేతలకు హామీ ఇచ్చారు.శుక్రవారం నాడు గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ సీతారామ ప్రాజెక్టు విషయంలో తప్పు ఎప్పుడు జరిగిన ఎక్కడ జరిగిన సరే దాన్ని సరి చేయించేందుకు దాని కోసం అవసరమైతే పోరాటానికి కూడా సిద్ధమని ఆయన అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్ట్ ప్రతిపాదిత ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు జలాలు వచ్చే విధంగా చట్టసభల్లో మరియు ప్రజా క్షేత్రంలో కొట్లాడి సాధిస్తామని అఖిలపక్ష నేతలకు ఆయన హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో జరిగిన తప్పిదాలను బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ దృష్టికి త్వరలోనే తీసుకువెల్లి ప్రాజెక్టు విషయంలో జరిగిన పొరపాట్లను ప్రస్తుతం జరుగుతున్న నష్టాలను వివరిస్తామని ఆయన తెలిపారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజక వర్గాల ప్రజలకు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు సాగు నీరు అందేంతవరకు వదిలే ప్రసక్తే లేదని ఆయన ముక్తకంఠంతో వ్యాఖ్యానించారు. గార్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి గురించి మరియు ఇంటర్సిటీ, శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లో నిలుపుదల గురించి కూడా కృషి చేస్తానని అఖిలపక్ష నేతలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హామీ ఇచ్చారు. గతంలో గార్ల మండల అభివృద్ధి కోసం అనేక విధాలుగా కృషి చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రన్ అఖిలపక్ష నేతలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీతారామ ప్రాజెక్టుపై న్యాయ విచారణ జరిపించి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు త్రాగు, సాగునీరు అందించాలని గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని కోరుతూ అఖిలపక్ష నేతలు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు వినతి పత్రాలు సమర్పించారు. టిఆర్ఎస్ నేత పానుగంటి రాధాకృష్ణ అధ్యక్షత వహించగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంలో జరుగుతున్న అన్యాయాన్ని కుట్రలను రీడిజన్ సంబంధించి అనేక లోపాలను, నష్టాలను సవివరంగా వివరించారు.ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ రైల్వే బోర్డ్ మెంబర్ ఖాదర్ బాబా పారా నాగేశ్వరరావు , అఖిలపక్ష నేతలు వజ్రం నాగేశ్వరరావు జంపాల వెంకన్న కందుకూరి ఈశ్వర్ లింగం గంగావత్ లక్ష్మణ్ నాయక్ నాగేంద్ర పవన్ కుమార్ మాన్య నాయక్ రంగరాజు శివాజీ పల్లె బోయిన మోహన్, భూక్యా వినోద్ బీరవెల్లి లక్ష్మారెడ్డి, పి బిక్షం అంకెపాక కిరణ్ వేషమల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ..

**బయ్యారం,ఏప్రిల్ 18:** బయ్యారం మండలం చోక్ల తండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చోక్ల తండ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల అకౌంట్ లో బోనస్ డబ్బులు జమ చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చర్మన్ మూలా మధుకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్, తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీను,బానోత్ రాము,శ్రీను, వల్లాల వెంకన్న, జక్కుల దేవేశ్వరరావు, రంగయ్య, తెజావత్ రాంచంద్ నాయక్, హుస్సేన్, కోండయ్య, సుధాకర్,మంగిలాల్, రవీందర్, వినోద్, సురేష్ తదితరులు ఉన్నారు.

# సన్న ధాన్యం దొడ్డు ధాన్యం

**- కలిపితే ప్రభుత్వం.మిల్లర్లు బదనాం అవుతారని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లిన రైస్ మిల్ అసోసియేషన్ చైర్మన్ బాదం ప్రవీణ్**



**ములుగు, 18:** ములుగు జిల్లాలో 2024. 25 రబి సీజన్లో వచ్చే సన్నధాన్యం ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటున్న గొప్ప ప్రభుత్వం అంటూ ఈ సీజన్లో వచ్చే సన్నధాన్యం దొడ్డు ధాన్యం ఏదైనా కూడా బాయిల్డ్ బియ్యం మాత్రమే అవుతాయి ఏదైనా ధాన్యం కొంత రా రైస్ అయిన అవి తినడానికి అన్నం సరిగా కాదు ప్రభుత్వ ఉద్దేశం పేద ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పం గొప్పది అయినప్పటికీ అవి అన్నం కాక ప్రభుత్వం మిల్లర్లు బదనాం అయితారు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వివరించగా క్యాబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుం టామని సానుకూలంగా స్పందించిన మంత్రి.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ గౌరవాధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి మరియు రైస్ మిల్లర్లు అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరినాథ్ పాల్గొన్నారు

# బీరప్ప జాతరలో చల్మెడ ఆనంద్ రావు...

**వేములవాడ,ఏప్రిల్ 18:** కోనరావుపేట మండలం నిమ్మపల్లి బీరప్ప జాతరకు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. సందర్భంగా వారికి బీరప్ప జాతర నిర్వాహకులు, గ్రామస్తులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య, మండల అధ్యక్షుడు దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు కదిరే శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, వంశీ, మల్లేష్, గోపుపరశురామ్, గంగాధర్, మందాల శ్రీనివాస్, శివతేజ, అశోక్ తదితరులు ఉన్నారు.






# బాబా 100వ జయంతి వేడుకలకు ప్రభుత్వం ద్వారా విధులు కేటాయించండి

**• జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాన సత్య ప్రసాద్‌నుకోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**పుట్టపర్తి ఏప్రిల్ 18:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం తగిన ఉత్తర్వులు ఇచ్చే విధంగా చూడాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ప్రత్యేకంగా కోరారు. మడకశిర నియోజకవర్గంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి తో పాటు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి నూతన సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి గురువారం విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఏడాది నవంబర్ మాసంలో భగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలు నిర్వహించనున్నారని ఆ వేడుకలకు దేశ విదేశాల నుంచి సుమారు 11 లక్షల మంది భక్తులు విచ్చేస్తారని మంత్రి దృష్టికి తీసుకుపోయారు అంతేకాకుండా బాబా వేడుకలకు దేశ ప్రధానితో పాటు వివిధ రాష్ట్రాల గవర్నర్లు ముఖ్యమంత్రులు మంత్రులు న్యాయమూర్తులు విదేశాల నుంచి పలువురు వీఐపీలు పుట్టపర్తికి విచ్చేస్తారని అందుకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.885 కోట్లు అవసరమవుతాయని జిల్లా అధికారులు ఇచ్చిన అంచనా మేరకు ప్రభుత్వం నిధులు మంజూరయ్యాల చూడాలని కోరారు. ఈ విషయంపై మంత్రి అనగానే సత్యప్రసాద్ స్పందిస్తూ ఇప్పటికే ప్రభుత్వం రూ 100 కోట్లను కేటాయించే విధంగా చర్యలు తీసుకుందని ఇంకా మరో రూ.100 కోట్లను కేటాయించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుట్టపర్తిలో కొత్తగా ఐదు సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. సబ్ స్టేషన్ లతోపాటు రైతులకు సంబంధించిన వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ పరికరాలు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గానికి అవసరమయ్యే సబ్ స్టేషన్ లతోపాటు విద్యుత్ పరికరాలను మంజూర ఎలా తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి హామీ ఇచ్చారు.

# డ్రగ్స్ నిర్మూలనకై కబడ్డీ టోర్నమెంట్...

**• పోలీసుల వినూత్న కార్యక్రమం**


**• ఏప్రిల్ 25 నుంచి కబడ్డీ టోర్నమెంట్**

**తాండూర్: ఏప్రిల్ 18:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం :సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు తాండూర్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు , డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పోలీసులు నడుం బిగించారు . తాండూర్ సీఐ కుమారస్వామి, నేతృత్వంలో తాండూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ , నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు . తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాండూర్ సీఐ కుమారస్వామి వివరాలు వెల్లడించారు . బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీము లు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చున్నారు . మొత్తం 20 టీములు పాల్గొనే ఈ టోర్నమెంట్ ను ఏప్రిల్ 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారన్నారు . యువత చైతన్యవంతులైతేనే డ్రగ్స్ ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చున్నారు . ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని కార్యక్రమాన్ని , పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలన్నారు . ఈ కార్యక్రమంలో తాండూర్ మాదారం కన్నెపల్లి ఎస్ఐలు కిరణ్ కుమార్ సౌజన్య గంగారాములు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు అడ్మిషన్ల గండం

**• టార్గెట్ నింపితేనే ఉద్యోగం, వేతనం అంటున్న యజమాన్యం**

**• మొండికేస్తే పస్తులే ..: ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్**



**మందమర్రి :ఏప్రిల్ 18:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ మాట్లాడుతూ.. మండలంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులను మండుటెండలో తిప్పుతూ.. ఉపాధ్యాయుల ఊపిరి తీస్తున్నారన్నారు. ఒక్కొక్క ఉపాధ్యాయునికి ఇంత మంది పిల్లల్ని అడ్మిషన్ చేయాలని టార్గెట్ ఇస్తూ.. ఒత్తిళ్లు తెస్తున్నారు. అసలే ప్రైవేటు కొలువు, ఆపై నిరుద్యోగం ,భార్యా పిల్లలు ,రోజువారి పొట్ట గడవాలంటే యాజమాన్యం చెప్పినట్టుగా తలూప వలసిందే ,6 నుండి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు అయిపోయినప్పటికీ, టీచర్లు ఖాళీగా ఉంటున్నారనే నెపంతో ..ముగ్గురు, నలుగురు ఉపాధ్యాయులను జత చేసి పట్టణంలోని వివిధ వార్డులకు డోర్ టు డోర్ ప్రచారం చేపిస్తూ.. ఉన్నత చదువులు చదివిన వాళ్ళని వింతగా వీధులలో తిప్పుతూ.. వారు చదివిన చదువుకు విలువ లేకుండా.. ఇంటింటి కి వెళ్లి సారు .మేడం ..సారు.. మేడం ..అంటూ.. విద్యార్థుల ఇంటి గేట్ల ముందు నిలబెడుతున్నారు . ఒకటి నుండి ఆరో తరగతి పిల్లలకు తక్కువ ఫీజు తీసుకుంటున్నాము, మాది స్టాండర్డ్ కలిగిన విద్యా సంస్థని ,మాటలు చెప్పడమే బోధన అవుతుంది .రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగి, 42 నుండి 44 డిగ్రీల ఉష్ణోగ్రతతో వాతావరణం వేడెక్కి ఉంటే .. ఇంత ఎండలో ప్రైవేటు విద్యాసంస్థలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కర్మానికి, ఎండలో తిప్పడం వల్ల వడగాల్లకు గురై , వాంతులు, విరేచనాలు ,తలనొప్పి తో బింబెత్తుతున్నారు. ఆరోగ్యం క్షీణించి ఒక్కరోజు సెలవు అడిగితే ...పరీక్ష సమయంలో సెలవుకు పర్మిషన్ ఇస్తారా ..?అంటూ.. పలు ఇబ్బందులకు గురి చేస్తూ.. ప్రైవేట్ పాఠశాల అంటేనే ..భయపడే విధంగా.. నేటి యాజమాన్యాల ధోరణి ఉంది అంటున్నారు. ఇప్పటికే ..ప్రైవేటు పాఠశాలలు ఉపాధ్యాయులుగా చేయాలంటే ..ఎవరు సుముఖత చూపడం లేదు, ఇలా.. ఉపాధ్యాయులను టార్గెట్ చేస్తూ ..యజమాన్యాలు వారి ఇంట్లో నుండి జీతాలు ఇస్తున్నట్లుగా ప్రవర్తించడం వల్ల, నేటి యువత ప్రైవేట్ స్కూలు ఉపాధ్యాయునిగా రావడానికి ఇష్టపడడం లేదు, ఇలానే యాజమాన్యాల ఆలోచన విధానం మార్చుకోకుండా.. ఉపాధ్యాయులపై ఒత్తిళ్లు అధికం చేస్తే ,రానున్న రోజుల్లో విద్యార్థులకు విద్య నేర్పే గురువులు ఈ వృత్తికి వీడ్కోలు చెప్పవలసి ఉంటుందంటున్నారు.

# నరేంద్రమోదీని విమర్శించే స్థాయి నీది కాదు

**• ప్రపంచ దేశాలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం కోరు కుంటున్నారు**



**జోగులాంబ ఏప్రిల్ 18:** 2014 లో 11 వ స్థానంలో దేశాన్ని 5 వ స్థానంలో నిలిపి ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపాలని సంకల్పంతో పని చేసే నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు.నేడు గద్వాల పట్టణంలోని డికె.బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ. ఈ.డి.కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో అద్దంకి దయాకర్ కనీసం దేశ ప్రధాని అన్న గౌరవం కూడా లేకుండా శాంతి భద్రతలు పాటించకుండా నరేంద్ర మోడీ పై నోటికొచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు.మనీ లాండరింగ్ కేసులో ఈడి సంస్థలు దర్యాప్తులో, ఇరుక్కున్న రాహుల్ గాంధీ,సోనియా గాంధీ ల కుంభకోణం ఎక్కడ బయటపడుతుందోనని,ఇలాంటి ఆందోళనలు చేస్తున్నారన్నారు.త్వరలోనే ఈ కాంగ్రెస్ పార్టీ బాగోతం బయట పడుతుందన్నారు.పేపర్లలో పేరు కోసం,పబ్లిసిటీ కోసం అద్దంకి దయాకర్,మొరుగుతున్నడని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.గతంలో కూడా అద్దంకి దయాకర్ పాకిస్తానీ ప్రేమిస్తా అంటూ మత విద్వేషాలు కూడా రెచ్చగొడుతున్నాడని,దేశ ప్రధానిని దూషిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్న అద్దంకి దయాకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవాదాస్,జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, గద్వాల మండల అధ్యక్షుడు చేను గోనిపల్లి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# నిరుపేద మహిళకు సహృదయ చేయూత..!



**గోదావరిఖని: ఏప్రిల్ 18:** గోదావరిఖని విటల్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రమ భర్త 6సంవత్సరాల క్రితం చనిపోయారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలతో ఒక చిన్న రూమ్ లో నివసిస్తుంది. ఇల్లుగోడలు పాతవి కావడం, ఇంటి ముందు గోడ, బాత్రూం కూడా కూలిపోయింది. దీంతో ఆర్థిక పరిస్థితి బాగలేని వీరు నిర్మాణం చేపట్టలేని దీన పరిస్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, సహృదయ ఫౌండేషన్ యుఎస్ఏ, వ్యవస్థాపకులు బిందు తడివాక కి తెలపగా... ఒంటరి మహిళ పడుతున్న బాధ తనకు తెలుసునని ఇలాంటి వారికి తప్పక సాయం చేస్తానని వారు నిర్మిస్తున్న బాత్రూం నిర్మాణానికి అవసరమైన సిమెంటు, పైపులు, లేబర్ చార్జీలు ఇస్తానని తెలిపారు. దీంతో శుక్రవారం విటల్ నగర్ లోని రమ ఇంటికి వెళ్లి నీడ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ సహకారం తో చేయూతనందించారు. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎక్కడో ఉండి కూడా నిరుపేదలకు సాయం చేయడం అనేది బిందు తాడివాక కి చెల్లిందని ఇలాంటి మంచి మనసుకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సూర్యదేవర జ్యోతి, నసీమా భరోసా, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ దంపతుల స్ఫూర్తిదాయకమైన నిర్ణయం..!

**• మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం**

**• దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్**

**ఓదెల:ఏప్రిల్ 18:** ఓదెలలోని సెంట్రింగ్ వర్క్, (ఆర్టిస్ట్ )కార్యక్రమాలు నిర్వహిస్తున్న రేగుల సువర్ణ - సదానందం దంపతులు గురువారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. సువర్ణ సదానందం 25వ వివాహ దినోత్సవం సందర్భంగా తమ ఇద్దరి మరణానంతరం ఇద్దరి నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తామని దంపతులిద్దరూ అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సంధ్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెర్గు భీష్మాచారి, రాజమౌళి కి దంపతులు వారి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆరెల్లి రాజమౌళి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరి కుమారులు హర్షవర్ధన్ పార్దివన్ కూతురు మైథిలిపాటు కనికి రెడ్డి సతీష్ బైరి వినోద్. ఖ్యాతం మల్లేశం. సారంగం బంధువులు పాల్గొన్నారు. వీరిని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ప్రచార కార్యదర్శి కె ఎస్ వాసు నూక రమేష్ భీమనపల్లి పృథ్విరాజ్ చెరుకు శంకరయ్యఅభినందించారు.






# మానవత్వ సేవా పురస్కారం అందుకున్న సురభి శ్రీధర్.!

**గోదావరిఖని:ఏప్రిల్ 18:**

వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ గుర్తించి గురువారం హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ కు మానవత్వ సేవా పురస్కారాన్ని ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, కోడెల మంజుల, కోఆర్డినేటర్, లయన్ డాక్టర్, ఆకుల రమేష్, గౌరవ సలహాదారులు డాక్టర్ గూడూరు చేన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కోశాధికారి డాక్టర్ కుమారస్వామి లు అందజేశారు. ఈ పురస్కారం రావడం ఎంతో ఆనందంగా ఉం దని, సంస్థకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవా దములు తెలుపుకుంటున్నామని శ్రీధర్ తెలిపారు. డా"సురభి శ్రీధర్ కు పురస్కారం రావడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత...

**• కటింగ్లకు కాలం చెల్లింది.. • బిఆర్ఎస్ పాలనలో నిలువు దోపిడి: పెద్దపల్లి ఎమ్మెల్యే**



**ఓదెల: ఏప్రిల్ 18:** మండలంలోని ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, కొలనూరు, లంబాడీ తండా, నాంసానిపల్లి, ఓదెల, జీలకుంట గ్రామాలలో సింగిల్ విండో మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, హమాలీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో 25వ డివిజన్ మహిళ సమాఖ్య సమావేశం...

**రామగుండం :ఏప్రిల్ 18:** రామగుండం శాసనసభ్యుడు రాజఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా 25వ. డివిజన్ కెసిఆర్ కాలనీ, చంద్రబాబు కాలనీ, మహిళ సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో దాసరి సంబమూర్తి మాట్లాడుతూ... 15నెలల కాలములో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సమక్షమపథకాలు, రామగుండం లో శాసనసభ్యులు చేసిన అభివృద్ధి,ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని తెలియజెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో సమాఖ్య అధ్యక్షురాళ్లు,ఆర్ పి లు. సభ్యులు, పాల్గొన్నారు.



# ఆలస్య చర్యలకు అధికారులదే బాధ్యత

- చట్టపరమైన చర్యలకు భాధ్యులే
- ఆర్కే జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పు
- దుష్ట పరిపాలన కింద అధికారులపై చర్యలకు సుప్రీం ఆదేశం

**ఉరవకొండ ఏప్రిల్ 18:-** ఏదేని ఒక సమస్య గురించి ప్రభుత్వ అధికారులకు అర్జీ (లేక) ఫిర్యాదు అందజేసినప్పుడు, ఆ అర్జీని ఫిర్యాదును అందుకున్న సంబంధిత అధికారి ఆ ఫిర్యాదుకు అర్జీకి సంబంధించి "ఎండార్స్మెంట్" ను తప్పని సరిగా అందజేయాలని సుప్రీం కోర్టు ఆర్కే జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో పేర్కొంది. అర్జీని సంబంధిత అధికారి విచారణ జరిపి నిర్ణీత గడువులోగా చర్యలు చేపట్టాలి. ఆలస్యం అయితే కారణాలు పేర్కొనాలి. కారణాలు సహేతుకరంగా ఉండాలి. లేకపోతే అధికారి మీద దుష్ట పరిపాలన కింద న్యాయపరమైన చర్యలకు బాధ్యులవుతారని సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే గత ప్రభుత్వం ప్రతి సోమవారం ఇచ్చే ఫిర్యాదుల్లో ఎలాంటి ఎండార్స్మెంట్ ఇవ్వటం లేదు. కనీస ఫిర్యాదుదారునికి ముట్టుదల రసీదు సైతం ఇవ్వటం లేదు. ప్రభుత్వం మారింది. అయినా అధికారుల తీరు మారలేదు. ఇచ్చిన ఫిర్యాదులను బుట్టదాకలా చేస్తున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా అప్పటికే ప్రజా సమస్యల పరిష్కారంలో చోద్యం చూస్తున్న అధికారులపై సుప్రీంకోర్టు తీర్పు అనుసారం దుష్ట పాలన కింద చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వరుస దొంగతనాల నేపథ్యంలో పోలీసులు అలసత్వం వీడాలి

- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 18:-** ప్రొద్దుటూరులో వరుస దొంగతనాల నేపథ్యంలో పోలీసులు అలసత్వం వీడాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా వరుస దొంగతనాలతో పొద్దుటూరు ప్రజలు భయాందోళన చెందుతున్నారని దీన్ని నివారించాల్సిన బాధ్యత పోలీసులదేనని అన్నారు. దొంగతనాలతో జరుగుతుండడంతో జిల్లా ఎస్పీని కలిసి మాట్లాడానని తొందర్లోనే నిందితులను పట్టుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ప్రజలు కూడా పోలీసులు ఇచ్చే సూచనలు పాటించాలని ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు పోలీస్ స్టేషన్కు వెళ్లి పోలీసులకు విషయం తెలపాలన్నారు. పొద్దుటూరు పట్టణంలో దాదాపు 40000 ఇల్లు ఉన్నాయని, పోలీసులు సంఖ్యాబలం అంత లేదన్నారు. ఈ మధ్యకాలంలో పోలీసులు తనిఖీలు బిట్స్ తగ్గిపోయినట్టు అనిపిస్తుంది అన్నారు. పోలీసు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దొంగతనాలు జరగకుండా చూసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పుల్లయ్య,వద్ధిబాలుడు, కుతుబుద్దీన్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు యేసు చెప్పిన ప్రేమ, శాంతి, సహనం మార్గంలో జీవించాలి

- ఫాదర్ విజయరావు "గుడ్ ఫ్రైడే" సందేశం



**చెన్నూరు, ఏప్రిల్ 18:-** మానవాళి చేసిన పాపాలకు బదులుగా ఏసుక్రీస్తు సిలువను మోసి, ఆయన తలపై ముళ్ళ కిరీటం ధరించి, కొరోడా దెబ్బలు తట్టుకొని, మనకోసం తన రక్తాన్ని చిందించి మనందరి కోసం మరణించారు. అలాంటి ప్రభువు చూపిన మార్గంలో క్రైస్తవులమైన మనమందరం జీవించాలని ఫాదర్ విజయరావు క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా చెన్నూరు ఆర్ సి ఎం చర్చి ఫాదర్ విజయరావ్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరి, సోదరులు భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తు కీర్తనలతో యేసు సిలువ మార్గం నిర్వహించారు. ఏసుక్రీస్తు తిరిగి మళ్లీ పునరు జీవం చెందుతారని దానిని క్రైస్తవ విశ్వాసులు అందరు కూడా ఈస్టర్ గా పండుగను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. కాగా సిలువ మార్గంలో ఏసుక్రీస్తు వేషధారణలో జేస్టాది కుమార్ బాబు, బటులుగా కొత్త గాంధీనగర్ యువకులు, సిలువ యాగాన్ని నిర్వహించారు. కార్యక్రమం క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# అడవి జంతువులను వేటాడే వ్యక్తిపై కేసు నమోదు

- బయ్యారం ఫారెస్ట్ రేంజి అధికారి సువర్చల



**బయ్యారం, ఏప్రిల్ 18:-** బయ్యారం రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని, బాలోజిపేట అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడి, ఉచ్చులతో వాటిని చంపి మాంసాన్ని విక్రయించే బాలాజీ పేట గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల తెలిపారు.డిఆర్ఓ ఉమారాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలోని అటవీ జంతువులను వేటాడుతూ, వాటిని చంపి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో, ఈ నెల 17న అటవీ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి వలపన్ని పట్టుకొని అటవి జంతువుల సంరక్షణ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైన అటవి జంతువులను, వేటాడి చంపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరు గుతుందని,అడవిని రక్షించి,అడవి జంతువుల సంరక్షణ చేయ డంతో పర్యావరణనికి మేలు చేకూరుతుందని, ఎవరు అడవిలోకి వెళ్ళి అడవి జంతువులను చంపే అధికారం లేదని, మానవ మనుగడకు జంతువులు ఎంతో ముఖ్యమో,అడవి సంరక్షణ చేయడం కూడా అంతే ముఖ్యమని ఫారెస్ట్ అధికారుల అన్నారు.

# సుకుమార్ చేతుల మీదుగా దూరదర్శని మూవీ 'అపనా తనామనా' లిరికల్ వీడియో విడుదల

- ఆనందోత్సవాలు జరుపుకున్న హీరో సువిక్షత్ అభిమానులు




**గాలివీడు ఏప్రిల్ 18:-** గాలివీడు మండలం బోరెడ్డిగారిపల్లి గ్రామానికి చెందిన బొజ్జా వెంకట్రామిరెడ్డి, శాంతమ్మ దంపతుల కుమారుడు యువ హీరో సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కలిపింది ఇద్దరిని అనే ఉపశీర్షికతో కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహా మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు నానీడ వెళు తుందా అనే లిరికల్ వీడియో సాంగ్కు కూడా అనూహ్యమైన ప్రశంసలు లభించాయి. తాజాగా శుక్రవారం ఈ చిత్రం నుంచి అనే లిరికల్ వీడియోను పాన్ ఇండియా దర్శకుడు పుష్ప, పుష్ప-2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు.దీంతో మండలంలోని హీరో సువీక్షిత్ అభిమానులు,పూలకుంట , బోరెడ్డి గారిపల్లి గ్రామాల్లో కుటుంబసభ్యులు అభిమానులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ 'ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వారి సొంత గ్రామంలోని వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే ప్యాషన్ అని సాంగ్ చాలా బాగుంది అనడంతో. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలినీ . ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి' అనడంతో హీరో సువిక్షిత్ కుటుంబసభ్యులు అభిమానులు ఆనందోత్సవాల్లో మునిగితేలారు.అనంతరం హీరో సువిక్షిత్ చరవాణి ద్వారా మాట్లాడుతూ... 'నా అభిమాన దర్శకుడు, ఎంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్ చేతుల మీదుగా మా సాంగ్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషంగా ఉందనీ.,ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెచ్చేలా. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకొస్తాయినీ తెలిపారు.. ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది. 1990వ నేపథ్యంలో అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది.ఈ సినిమా కోసం ఎంతో రీసెర్చ్ చేసి దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడనీ తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు'అని అన్నారు. ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుందనీ తెలియజేశారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

- ప్రతి నెల 3వ శనివారము - స్వచ్ఛ దినోత్సవం

**కడప ఏప్రిల్ 18:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఈ నెల 3వ శనివారం e-Check అనే థీమ్ తో స్వచ్ఛ దినోత్సవాన్ని నిర్వహించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు.ఈ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛ దినోత్సవ సందర్భంగా e-Check థీమ్ తో చేపట్టాల్సిన అంశాలపై శుక్రవారం టెలీ కాన్ఫరెన్సు ద్వారా అధికారులకు ఆయన దిశా నిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. **ముందస్తు ఏర్పాట్లు:** శనివారం జరుగనున్న కార్యక్రమాల గురించి శుక్రవారం రోజున టాం టాం మరియు మైక్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అన్ని కార్యక్రమాలు ఏఏ ప్రదేశాలలో జరుగుతాయో ప్రజలకు తెలియజేసి, వారందరినీ భాగస్వాములుగా చేయాలన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసి ప్రజల నుండి e-waste సేకరణ జరుగుతుందని తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. కార్యాలయాల శుభ్రత:జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో చేపట్టి, కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర సామగ్రి, , షెల్ఫులు, ఫైళ్లు మొదలైన వాటిని శుభ్రపరచాలని సూచించారు.ప్రతి గ్రామ పంచాయతీలో సేకరణకు ఏర్పాటు చేయాలి. ముఖ్యమైన గ్రామపంచాయతీలు, జిల్లా కేంద్రంలో లు ఏర్పాటుచేసి కార్యాలయాలు, సంస్థలు, ప్రజల నుండి e-waste సేకరణ చేపట్టాలని తెలిపారు.**అవగాహన కార్యక్రమాలు:** ప్రజాప్రతినిధులు, అధికారులు, సంస్థలు, ప్రజలంతా పాల్గొని e-waste యొక్క బాధ్యతను గుర్తించాలి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్ర మాన్ని చేపట్టాలన్నారు.పబ్లిక్ ప్లేస్లలో పోస్టర్లు ప్రదర్శించాలి,e-waste వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి,ప్రతి గ్రామ పంచాయతీలో ర్యాలీలు,మానవహారాలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించాలి,ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలి,గుర్తించిన e-waste scrap dealers ద్వారా వాటిని సురక్షితంగా వినియోగం నుండి తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా 7 రోడ్స్ సర్కిల్ నందు e-waste సేకరణకు Kiosk/Collection Drum/Box ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను డిఆర్వో ఆదేశించారు. జిల్లా అధికారులందరూ తమ కార్యాలయంలో ఉన్న e-wasteను తీసుకుని తమ సిబ్బందితో శనివారం ఉదయం 7.30 గంటలకు 7 రోడ్స్ సర్కిల్ వద్దకు విధిగా రావాలన్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్కడి నుండి ర్యాలీ నిర్వహించాలన్నారు.

# ఈ-వేస్ట్‌ను ట్రిపుల్ ఆర్ సెంటర్‌లో అందించండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి ఏప్రిల్ 18:-** నగరంలో ప్రతి ఇంటి వద్ద, దుకాణాల వద్ద ఉత్పత్తి అయిన ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వస్తువులు) ను రాయల్ నగర్ నందు ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ సెంటర్ నందు ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ప్రతి మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ తెలిపారు. ఈ నెల ఈ-వేస్ట్ నిర్వహణ, సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ-వేస్ట్ సేకరణ నగరంలోని న్యూ బాలాజి కాలని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఆర్ సెంటర్ వద్ద వద్ద ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు సేకరిస్తామని తెలిపారు. ఎలక్ట్రికల్ వస్తువులు అయిన కంప్యూటర్లు, బ్యాటరీలు, సెల్లులు, ఎలక్ట్రికల్ ఫోన్ తదితర వస్తువులు అన్ని ఆర్ఆర్ఆర్ సెంటర్ వద్ద ఇవ్వ వచ్చునని అన్నారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు పాత మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహి ంచనున్నామని తెలిపారు. ఈ - వేస్ట్ అంటే ఏంటి, ఏ ఏ వస్తువులు ఉంటాయి, వాటి సేకరణ, నిర్వహణపై శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద అవగాహన కల్పిస్తామని అన్నారు. నగరంలో సేకరించిన ఈ వ్యర్థాలను బెంగళూరు పంపి వందశాతం నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగా హన ర్యాలీ లో ప్రజలు, విద్యార్థులు, దుకాణ దారులు పాల్గొని విజయవంతం చేయాలనే కోరారు.

# ప్రొద్దుటూరులో అగ్నిప్రమాదం

- 20 వేల ఆస్తి నష్టం



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 18:-** ప్రొద్దుటూరు లో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన అగ్ని ప్రమాదం వలన దాదాపు 20వేల ఆస్తి నష్టం జరిగిందని ఫైర్ ఆఫీసర్ రఘునాథ్ తెలిపారు. పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని పెద్దమ్మ చెట్టు దగ్గర వున్న ట్రాన్స్ పార్మర్ కరెంట్ తీగలపై కోతి పడిందని, అదే విధంగా మైదుకూరు రోడ్డు లోని పిబిఎస్ కాయిర్ అండ్ రోప్ ఇండస్ట్రీలో నిల్వ వుంచిన కొబ్బరి పీచు మరియు పొట్టు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కావడంతో దాదాపు 20,000 రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని వివరించారు.

# ధర్మవరం పట్టణంలో బీసీ గర్జన బైక్ ర్యాలీ



**ధర్మవరం ఏప్రిల్ 18:-** ధర్మవరంలో శుక్రవారం బీసీ నేతలు ర్యాలీ నిర్వహించారు. బీసీ గర్జన పేరుతో పట్టణంలోని యర్రగుంట సర్కిల్ నుంచి కదిరి రైల్వే గేటు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ బీసీ పేరుతో ఉన్న జెండాలు పట్టుకొని జయహొ బీసీ అని నినాదాలు చేసుకు ంటూ ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకర్ రావు బీసీ సంక్షేమ సంఘం యువ అధ్యక్షులు క్రాంతి కుమార్ మరియు పార్టీలకు అతీతంగా ఉన్న బీసీ నేతలంతా ఐక్యంగా ర్యాలీలో పాల్గొని బీసీల ఐక్యతను చాటి చెప్పడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ మృతి

**చెన్నూరు ఏప్రిల్ 18:-** ఈనెల 16వ తేదీన బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా నలుగురు గాయపడి ఆస్పత్రి చికిత్స పొందుతూ ఉండగా , ఆటో డ్రైవర్ పాలెం రాజుకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కొరకు తిరుపతి ఒక ప్రవేట్ హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. కాగా చికిత్స పొందుతున్న ఆటో డ్రైవర్ పాలెం రాజు శుక్రవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడు రాజుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజు మరణ వార్త తెలియగానే చెన్నూరు కొత్త గాంధీనగర్ లో విషాదఛాయలు అమ్ముకున్నాయి. రాజు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడు రాజు అందరితో కలిసి మెలిసి ఉండేవారని అలాంటి వ్యక్తి తమ లేకపోవడంతో అతని స్నేహితులు చిందించుకోలేక బోరున విలపించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
19 ఏప్రిల్ 2025


# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**రామాపురం ఏప్రిల్ 18:-** చిత్తూరు కర్నూలు 40వ నెంబర్ జాతీయ రహదారిలోని మండల కేంద్రమైన రామాపురంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పప్పిరెడ్డి ఇరుగుల్ రెడ్డి,(60) అనే వ్యక్తి మృతి చెందాడు వివరాలు ఎలా ఉన్నాయి రామపురం మండలం హసనాపురం గ్రామం గొల్లపల్లికి చెందిన పప్పిరెడ్డి ఇరుగుల్ రెడ్డి తన సొంత పని నిమిత్తం మండల కేంద్రమైన రామాపురానికి వచ్చి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మలుపులో తాను తీసుకువచ్చిన ద్విచక్ర వాహనం మలుపు తిప్పుతుండగా కడప నుంచి రాయచోటి వైపు ఎదురుగా వస్తున్న కారు ఇరుగుల్ రెడ్డిని బలంగా ఢీకొనడంతో ఇరుకుల్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఢీకొన్న కారు దాదాపు పది మీటర్ల వరకు ఇరుగుల్ రెడ్డిని ఈడ్చుకుంటూ వెళ్లడంతో కారు కింద పడి దుర్మరణం చెందాడు విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు ఇరుగుల్ రెడ్డికి భార్య పిల్లలు ఉన్నారు. వీరిలో ఒకరు బ్యాంకు ఉద్యోగి, ప్రమాదాలు జరగకుండా మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వద్ద వైయస్సార్ మూడు రోడ్ల కూడలి వద్ద స్పీడ్ బ్రేకులు నిర్మించాలని పలువురు స్థానికులు విన్నవించుకున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు శవ పరీక్షల కోసం మృతదేహాన్ని లక్కిరెడ్డిపల్లి ఆసుపత్రికి తరలించారు

# ఫ్యాక్టరీలలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలి



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 18:-** ఫ్యాక్టరీలలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని అగ్నిమాపక అధికారి రఘునాథ్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లోని ఆధార్, ఏషియన్ పివిసి పైప్స్ ఇండస్ట్రీలో, కొర్రపాడు రోడ్డు లోని టివిఆర్ పెట్రోల్ బంక్ నందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముందుగా ఇండస్ట్రీయల్ ఎస్టేట్ నందు అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ ప్రతి ఫ్యాక్టరీలో పరిసరాలను శుభ్రంగా వుంచుకోవడంతో పాటు, ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి విద్యుత్ వైరింగ్ మార్చుకోవడం, ప్రతి సంవత్సరం నిపుణులతో వైరింగ్ చెక్ చేయించుకొని షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల నుండి రక్షణ పొందాలని వివరించారు. అనంతరం టివిఆర్ పెట్రోల్ బంక్ నందు పోర్టబుల్ అగ్నిమాపక పరికరాల వాడకం గురించి తెలిపారు. పెట్రోల్, డీజిల్ నింపే సమయంలో ఇంజన్ ఆఫ్ చేయడంతో పాటు, సెల్ ఫోన్ వాడకం నిషేధించాలని వివరించారు.ఆధార్ పైప్స్ యజమాని సుదర్శన రెడ్డి, ఏషియన్ పైప్స్ అధినేత సుబ్బారెడ్డి, టివిఆర్ పెట్రోల్ బంక్ మేనేజర్ ప్రసాద రెడ్డి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# వక్ఫ్ విధ్వంసకర చట్టం బాబు, జగన్, పవన్‌ల పాపం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం



**కడప ఏప్రిల్ 18:-** కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పార్లమెంట్ ద్వారా రూపొందించిన వక్ఫ్ సవరణల చట్టం- 2025 ముస్లిం మైనార్టీల పాలిట విధ్వంసకర చట్టంగా రూపొందడంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైయస్సార్ పార్టీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి ల పాపమేనని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడప ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు కొత్త చట్టానికి అనుకూలంగా పార్లమెంటులో ఓటు వేయగా రాజ్యసభలో వైయస్సార్ పార్టీ అనుకూలంగా ఓట్లు వేసి ఈ పాపా నికి ఒడిగట్టారని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ నల్ల చట్టాన్ని కాంగ్రెస్ పార్టీతో పాటుగా వివిధ సంస్థలు సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో సుమారుగా 84 కేసులు దాఖలు చేశారన్నారు. దీనిపై రెండు రోజులపాటు ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించిన మీదట యధా తధా స్థితిని కొనసాగించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. అంతేకాకుండా రాజ్యాంగ విరుద్ధమైన ఈ చట్టంపై ఎన్డీఏ కూటమిలోని అన్ని రాజకీయ పార్టీలకు చెంపపెట్టు ల అభివర్ణించారు. ముస్లిమేతరులను వర్ఫ్బ పాలక సంస్థల్లోఎలా నియమిస్తారని కోర్టు ప్రశ్నించినట్లు తెలిపారు. అంతేకాకుండా వందల ఏళ్ళ నాటి వక్ఫ్ ఆస్తులకు ఆధారం వాటి పత్రాలు ఎలా లభిస్తాయని సుప్రీంకోర్టు ప్రశ్నించినట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించిందన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనార్టీలే లక్ష్యంగా అధికార దుర్వినియోగం చేస్తూ రాజ్యాంగ విరుద్ధమైన పౌరసత్వ చట్టాలు, వక్ఫ్ సవరణ చట్టం ఇతరత్రా చట్టాలు తీసుకువచ్చిందని దుయ్యబట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ మతవిద్వేషంతో హిందూ, ముస్లింలంటూ విభజించి తద్వారా అధికార పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం నుండి మద్దతు ఇవ్వడం వల్ల ఈ నల్ల చట్టం పార్లమెంటులో ఆమోదం పొందినట్లు ఆరోపించారు. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ , వైయస్సార్ పార్టీ, జనసేన పార్టీలు ఎలా మనుగడ సాగిస్తాయో చూస్తామని హెచ్చరించారు. ముస్లిం మైనార్టీల ద్రోహులుగా మూడు పార్టీలకు ముద్రపడినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో కూడా ఈ వక్ఫ్ నల్ల చట్టాన్ని వ్యతిరేకించినట్లు తెలిపారు. ఇండియా కూటమిలోని రాజకీయ పార్టీలు కూడా ముస్లిం మైనార్టీల వైపు నిలవగా వారికి వ్యతిరేకంగా ఈ మూడు పార్టీలు బిజెపికి మద్దతు పలకడం దారుణమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఈ మూడు పార్టీలకు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు .ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు దశలవారీగా ఈ నల్ల చట్టం రద్దు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గఫార్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విజ్ఞాన్ కళాశాల విద్యార్థినులకు ఘనంగా సన్మానం



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 18:-** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విజ్ఞాన్ కళాశాల విద్యార్థినులకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. వివిఎస్ఎం విద్యాసంస్థల అధినేత వి.ఎస్.ముక్తియార్ నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల డైరెక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ తమ కళాశాల ప్రారంభించిన నాలుగు సంవత్సరాలలోనే తమ విద్యార్థినులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించటం ఆనందకరమన్నారు. కళాశాల తొలి విద్యాసంవత్సరం నుండి తమ విద్యార్థులు చక్కగా సత్తా చాటుకున్నారని వివరించారు. కళాశాల అధినేత అలీ అక్బర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించారు. మన ప్రజా సేవా సమితి అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థినులకు భద్రత కలిగిన, ఉన్నత విలువలతో బోధించే కళాశాల విజ్ఞాన్ అని తెలిపారు. అనంతరం జూనియర్ ఎంపిసిలో 466 మార్కులు సాధించిన యం. ముని స్పందన, 464 మార్కులు సాధించిన పి. ఆయేషా ఖాన్, జూనియర్ సిఈసిలో 474 మార్కులు సాధించిన ఎస్. ఫౌజియా, సీనియర్ ఎంపిసిలో 990 మార్కులు సాధించిన ఎస్. సాధియా, సీనియర్ సిఈసిలో 948 మార్కులు సాధించిన ఎస్. వసీమ సుల్తానా లకు నగదు పురస్కారం, మొమెంటో అందజేసి విద్యార్థినుల తల్లిదండ్రులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషాకు అభినందనల వెల్లువ

- పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా...
- హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా



**పులివెందుల ఏప్రిల్ 18:** కూటమి ప్రభుత్వం నిన్నటి దినం నామినేటెడ్ పోస్టులను విడుదల చేస్తూ ఉత్తర్లు జారీ చేసిన విషయం తెలుసుకున్న తెలుగు ప్రజా ప్రతినిధులు నాయకులు హజ్ కమిటీ మెంబర్ గా నియమితులైన షేక్ మహబూబ్ బాషా కు అభినందనల వెల్లువ పండుగలాగా జరిగింది . ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పులివెందులలోని విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఒక వివాహానికి షేక్ మహబూబ్ బాషా హాజరుకాగా అదే వివాహానికి కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి తెలుగు తమ్ముళ్లు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం శ్రీనివాసరెడ్డి షేక్ మహబూబ్ బాషాను దుశాల్వాతో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని తెలిపారు. వాటిలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తుంగభద్ర కెనాల్ హైవే లెవెల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి, తొండూరు శివ మోహన్ రెడ్డి అజ్జగుట్టు రఘునాథరెడ్డి అజ్జగుట్టు రవితేజ రెడ్డి ల ఆధ్వర్యంలో హజ్ కమిటీ మెంబర్ షేక్ మహబూబ్ బాషా కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంతోష సంబరాలు నిర్వహించారు. అనంతరం షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల నుండి స్నేహితుల నుండి అభిమానుల నుండి ఇంతటి ఆదర అభిమానాన్ని ఇచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కి ,నారా లోకేష్ కి ముఖ్యంగా పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవికి పార్టీ తరఫున రుణపడి ఉంటానని తనపై నమ్మకం ఉంచి ఇచ్చినటువంటి పదవికి అన్ని విధాల న్యాయం చేస్తూ ప్రజల ఆదరణ పొందుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగారి భాస్కర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, సమ్మద్,ఉమ్మర్ , విజయ్, భాస్కర్ ,అమర్, రమణారెడ్డి, అర్జున్, ఇతర టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి ఆత్మీయ వీడుకోలు

- కేంద్ర సాయం, వాటాలు, నిధుల పంపిణీ చర్చలు

**ఉరవకొండ ఏప్రిల్ 18:-** కేంద్ర ఆర్థిక సంఘానికి, రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ ఆత్మీయ వీడుకోలు తెలిపారు ఆంధ్రప్రదేశ్ పర్యటన విజయవంతంగా ముగిసింది. 16వ ఆర్థిక సంఘం సభ్యులకు ప్రభుత్వ పక్షాన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వీడ్కోలు పలికారు. ఆయన వెంట ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, తదితర అధికారులుపాల్గొన్నారు రాష్ట్రానికి రావాల్సిన కేంద్రప్రభుత్వ వాటాలు, నిధులు పంపకాలు, సాయం వంటి అంశాలపై రాష్ట్రప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు 16 ఆర్థిక సంఘం ప్రతినిధులు మన రాష్ట్రానికి విచ్చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే. దీనిలో భాగంగా రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు ఆర్థిక సభ్యులకు రాష్ట్రప్రభుత్వం తరుపున స్థానిక ఉన్నతాధికారులు సాధార స్వాగతం పలికారు.ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మంత్రి హోదాలో ఆర్థిక సంఘం సభ్యుల వెంట ఉండి స్వయంగా విజయవాడ నుంచి తిరుపతి నగరానికి తీసుకువచ్చారు. ఏపీ పర్యటన విజయవంతంగా ముగియటంతో ఆర్థిక సంఘ సభ్యులు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటాలు సాయం పంపకాల గురించి ఆయన సంఘం తో చర్చలు జరిపినట్లు తెలిసింది.





# ప్రజల కోసం ప్రాణాలర్పించిన యేసు క్రీస్తు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 18:** విలువలేని మన జీవితాలకు విలువైన తన జీవితం సిలువలో అర్పించిన ప్రేమ స్వరూపి ప్రభువైన క్రీస్తు అని రెవరెండ్ కోలాటి రాజు తెలిపారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా గోకుల్ నగర్ లోని ఎస్ పీజీ 2 చర్చిలో రెవరెండ్ కోలాటి రాజు మాట్లాడుతూ దేవ కుమారుణ్ణి సిలువ వేసిన రోజున శుభ శుక్రవారం గా జరుపుకుంటున్నామన్నారు. క్రీస్తుకు మన ఆత్మలను అప్పగించుకొనగలిగితేనే ఆయన చేసిన త్యాగానికి అర్థం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులంతా గుడ్ ఫ్రైడే నీ జరుపుకుంటున్నామన్నారు. మనకోసం సిలువపై తన ప్రాణం అర్పించిన ప్రభువు ఆజ్ఞలను చిత్తశుద్ధితో పాటించి ఆయనకు నచ్చే విధంగా జీవించాలని అప్పుడే పరలోక దీవెనలను పొందగలుగుతామని ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ఆయన క్రైస్తవ విశ్వాసులకు తెలియజేశారు ప్రార్థనల అనంతరం విందును ఏర్పాటు చేశారు.

# మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 18:-** స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న లక్ష్మి అనే గర్భిణీ మహిళకు రక్తం తక్కువ ఉండటంతో డెలివరీ కొరకు ఓ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని శుక్రవారం సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు యస్ అబ్దుల్ చేత స్థానిక ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

- చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

**బొమ్మనహాళ్ ఏప్రిల్ 18:-** జగతికి శాంతి సందేశానిస్తూ క్రీస్తు శిలువనెక్కిన రోజైన గుడ్ ఫ్రైడేను బొమ్మన హాల్ మండలంలో పలు గ్రామాలలో ఘనంగా నిర్వహిం చారు.శుక్రవారం మండల కేంద్రమైన బొమ్మనహాల్ తో పాటు ఉద్దేహాల్,గోవిందవాడ, బండూరు, హొన్నూరు, ఉంతకల్లు, గొనేహల్, తదితర గ్రామాల్లోని చర్చీల్లో క్రైస్తవులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.శాంతియుత సమాజం కోసం సన్మాన జీవన మార్గాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ఏసు ప్రభువు శిలువను ఎక్కిన రోజుగా భావించి ఉపవాస దీక్షలు చేపట్టారు.



# టీడీపీ కార్యకర్త పి.ఇరగం రెడ్డి మృతి చాలా బాధాకరం

**● నివాళులర్పించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి**



**రామాపురం ఏప్రిల్ 18:-** మండలం కేంద్రమైన రామాపురంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో హసనాపురం గ్రామం గొల్లపల్లికి చెందిన పప్పిరెడ్డి ఇరగం రెడ్డి రోడ్డు దాటుతుండగా కారు డీ కొనడం తో అక్కడిక్కడే మృతి చెందడం బాధాకరమని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు టిడిపి నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డి పల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు. వారి వెంట రామాపురం లక్కిరెడ్డిపల్లి మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ రాయచోటి వారి ఆధ్వర్యంలో 27వ నేత్ర దాన శిబిరం, బాడీ అందజేత



**రాయచోటి ఏప్రిల్ 18:-** మాజీ ఎయిర్ఫోర్స్ అధికారి కె.శ్రీనివాసులు రెడ్డి నేత్రాలను వాళ్ళ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో యల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి,మరియు ఆయన బాడీ ని కడప రిమ్స్ ఆసుపత్రి వారికి అందించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి తెలిపారు. అనంతరం లయన్ కొత్త సుదర్శన్ మాట్లాడుతూ నేత్ర దానం వల్ల జీవితకాలం ఇద్దరికి చూపును కలిపించడం జరుగుతుందని కీ:శే:కె.శ్రీనివాసులు రెడ్డి నేత్రాలను మరియు ఆయన బాడీ నీ దానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆయన కుటుంబ సభ్యులకు రాయచోటి స్వచ్ఛంద సేవా సంస్థల అందరి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి మల్లికార్జున దాత కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్‌కు ఎంపికైన గంప రెడ్డి ప్రసాద్



**రామాపురం ఏప్రిల్ 18:-** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన గంప నాగేంద్ర కుమారుడు గంప రెడ్డి ప్రసాద్ గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్ కి ఎంపికైనట్లు రెడ్డి ప్రసాద్ తల్లిదండ్రులు తెలిపారుఈ నెలలో హైదరాబాదులో నిర్వహించినటువంటి కబడ్డీ పోటీలలో గంప రెడ్డి ప్రసాద్ చురుకుగా తనదైన శైలిలో ప్రతిభను కనబరచడంతో ఈ గ్లోబల్ ఇండియా ప్రైమ్ కబడ్డీ లీగ్ కి ఎన్నుకోవడం జరిగిందనీ గతంలో జమ్మూ కాశ్మీర్లో నిర్వహించిన జాతీయ కబడి పోటీలలో 2024 గాను ఆంధ్రప్రదేశ్ తరపున గోల్డ్ మెడల్ సాధించడం కూడా జరిగిందనీ. కనుకఈ యొక్క కబడ్డీ ఆటని హర్యానా రాష్ట్రంలో ప్రపంచ దేశాల నుండి వచ్చినటువంటి ప్రతినిధులతో ఈ యొక్క ఆటను నిర్వహించడం జరుగుతుందనీ అందులో రామాపురం మండలానికి చెందినటువంటి వ్యక్తి పాల్గొనడం అన్నమయ్య జిల్లా రామాపురం మండల వాసులందరికీ ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా గ్రామ ప్రజలు మరియు తదితరులు ఈ యొక్క ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే భవిష్యత్తులో కూడా మరింత ప్రతిభను కనబరిచి జాతీయ జట్టుకు కూడా ఎన్నిక అవుతాడని ప్రజలు అంతా ఆశాభావం వ్యక్తం చేశారు.

# జీసస్ మహా త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**● వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి ఏప్రిల్ 18:-** జీసస్ మహా త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జగతికి శాంతి సందేశమిస్తూ క్రీస్తు శిలువ నెక్కిన రోజు గుడ్ ఫ్రైడే అని,ఆ తరువాత ఆయన పున రుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు..ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలన్నారు.శత్రువులను కూడా ప్రేమతో క్షమించాలని చెప్పిన దయామయుడు ఏసుక్రీస్తు అని పేర్కొన్నారు. సాటివారి పట్ల ప్రేమ, అవధులు లేని త్యాగం ఇదే జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశమన్నారు.

# నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ఏప్రిల్ 18:-** నియోజకవర్గం గాలివీడు మండలం , గ్రామం శెట్టివారిపల్లెలో కామసాని గంగిశెట్టి గారు అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

# సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం

**● శెట్టిపల్లె గ్రామ పార్టీ కార్యకర్తలతో మమేకమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి బ్యూరో ఏప్రిల్ 18:-** సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామం తిమ్మక్కగారిపల్లె లో మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి నివాసంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలతో మమేకమయ్యారు.పార్టీ అభివృద్ధిపై చర్చించారు. కార్యకర్తలు, నాయకులకు ఏ కష్టం వచ్చినా తోడుంటానని శ్రీకాంత్ రెడ్డి భరోసా నిచ్చారు.జగన్ హయాంలో శెట్టిపల్లె గ్రామంలో వివిధ

**సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి: రూ 60 కోట్లు**

శ్రీకాంత్ రెడ్డి ఎదుట గుర్తుకు చేసుకున్న ప్రజలు, కార్యకర్తలు జగన్ హయాంలో శెట్టిపల్లె గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ 60 కోట్లుకు పైగా లబ్ధి చేకూరిందని ప్రజలు, కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట గుర్తుకు చేసుకున్నారు.శెట్టిపల్లె గ్రామంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు,డ్రైనేజీలు, పలు ఆలయాల నిర్మాణాలు, పక్కా గృహాలు, పాఠశాలల అభివృద్ధి, పెద్దబిడికి లో సెల్ టవర్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు ఎన్నో జరిగాయని ప్రజలు గుర్తుకు తెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గొర్ల అనిరుధ్ రెడ్డి, మాజీ ఎంపిపి నాగిరెడ్డి, మాజీ ఎంపిటీసీ శివయ్య, ఆనంద రెడ్డి, లాయర్ శ్రీనివాసులు రెడ్డి, ఉమా నాయుడు, మహేశ్వర, నరసింహారెడ్డి, రమణా రెడ్డి, మదన మోహన్ రెడ్డి, కోట తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప వర్గీకరణ ఆర్డినెన్స్ హర్షణీయం: రామాంజనేయులు



**రాయచోటి ఏప్రిల్ 18 :-** ఎస్సీ వర్గీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ 2తెచ్చినందుకు రాష్ట్ర రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆఫీసులో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతోసమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్సీ ఉప వర్గీకరణ ఆర్డినెన్స్ జి ఒ 2 తెచ్చినందుకుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర రవాణా యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియ జేశారుఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్స్ ద్వారా జీఓ ను తీసుకొచ్చిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాదిగల అభ్యున్నతికి మరో అడుగు ముందు కేసి వర్గీకరణ తెచ్చినందుకుమాదిగ జాతి తరపున ధన్యవాదాలు తెలియజేశారు 30 సం"ల ఉద్యమం అమరవీరుల త్యాగ ఫలితమే వర్గీకరణవిజయానికి కారాణమన్నారుఈ విజయం అమరవీరులకు అంకితమన్నారు అన్నిరంగాలలో అభివృద్ధికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి ఎపి మాదిగలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ!అదేవిదంగా రోస్టర్ విధానంలో సవరణ చేయాలని విజ్ఞప్తి చేశారు.200 ల పాయింట్లలో మొదటి 100లో మాదిగలకు 7శాతం మాలలకు 7శాతం తదుపరి 100 లో మాదిగలకు 6శాతం మాలలకు 8శాతం గా సంవరించి మాదిగలకు న్యాయంచేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు ఎంఈఎఫ్ నాయకులు హరిబాబు జిల్లా నాయకులు డివిఎంసిమెంబర్ జి వెంకటరమణ ఎ రామకృష్ణ పి వెంకటరమణ దళిత వేదిక రాష్ట్ర నాయకులు ఓబులేసు లాయర్ వెంకటరమణ పి.మల్లికార్జున, పి. బాలాంజనేయులు, పి. శివ, బి. కిరణ్ కుమార్ మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించండి: యూటీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ



**రాయచోటి ఏప్రిల్ 18 :-** ఎన్రోల్మెంట్ డ్రైవ్ పోస్టర్ను అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు. శివ ప్రకాశ్ రెడ్డి డిఇఓ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించడంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రచారంలో భాగంగా యూటీఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయం అని యూటీఎఫ్ నాయకత్వాన్ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. హరి ప్రసాద్, జాబీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని వాతావరణంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని అంతే కాకుండా నైతిక విలువలతో క్రమ శిక్షణ నేర్పించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగం కనుమరుగు అయ్యే ప్రమాదంలో పడిందని ప్రభుత్వ విద్యారంగం మనుగడలో వుంటే పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు విద్య అందుబాటులో ఉంటుందని అన్నారు.తల్లదండ్రులను ఒప్పించి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించే బాధ్యతను ఉపాధ్యాయులు కర్తవ్యంగా తీసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు , సమాజం లోని అన్ని వర్గాల వారు కూడా ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ తమ వంతు బాధ్యతగా భావించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసాద్, రాయచోటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హఫీజుల్లా, రాజా రమేశ్, సహాధ్యక్షుడు రెడ్డి బసయ్య, చిన్న మండెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు చంద్ర శేఖర్ రెడ్డి, కిఫాయత్, మండల కోశాధికారి ఆదిల్, వీరబల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగార్జున, అమీనుల్లా, ప్రధానోపాధ్యా యులు మొహిద్దిన్ బాషా, నాయకులు రెడ్డి ముని సుధాకర్, ఇందాద్ తదితరులు పాల్గొన్నారు

# పేదల అవసరాల పోరాటం కోసమే సిపిఐ పార్టీ

**● సిపిఐ నూతన కమిటీ ఎన్నిక**

**● సిపిఐ జెండా ఆవిష్కరించిన తాలూకా కార్యదర్శి, ఎం,నాగార్జున**



**బొమ్మనహల్ ఏప్రిల్ 18:** రాయదుర్గం పట్టణం వినాయక సర్కిల్ మీదుగా శాంతినగర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం షాదీ మహల్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకి నిరంతరం ఉద్యమాలతో ప్రభుత్వాలపైన ఉవెత్తున్న పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజా శ్రేయస్సు సిపిఐ బాటగా అనునిత్యం పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఉద్యమిస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత కేవలం సిపిఐ పార్టీకి చెందుతుంది,విద్యార్థి యువజన సమస్యలు అయితేనేమి రైతులు కూలీలు కార్మికులు సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ కొనసాగడం జరుగుతుంది, మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమాలు రూపొందించడం జరుగుతుంది, కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగతను పెంచి పోషిస్తున్నది నిరుద్యోగ తీవ్రతను తగ్గించాలని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని దేశవ్యాప్తంగా ఆందోళనలో చేపట్టడం జరిగింది,నూతన విద్యా విధానంలో భాగంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడే పోరాటాల ద్వారా తెలియజేయడం జరిగింది ఇలా ప్రతి సమస్యలోనూ సిపిఐ పార్టీ విద్యార్థి యువజన సంఘాలు మహిళా సంఘాలు కార్మిక కూలీ రైతు సంఘాలు ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ సొంత ప్రయోజనాల కన్నా ప్రజల ప్రయోజనాలే మిన్నగా భావించి సిపిఐ పార్టీ నాయకులు ముందుకు వెళ్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి ఇలాంటి తరుణంలో వక్ఫ్ బోర్డు మైనార్టీ సమస్యలు తీర్చడంలో ముందుండి పోరాడుతాం ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడే ఏ పని చేసిన సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తాదని ఈ సందర్భంగా తెలియజేశారు,**నూతన కమిటీలను ఎన్నికలో...** నూతన రాయదుర్గం పట్టణ కార్యదర్శి రవీంద్ర సహాయ కార్యదర్శి శంకర్ తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నికలు చేయడం జరిగింది, గుమ్మగట్ట మండలం కార్యదర్శిగా తిప్పేస్వామి సహాయ కార్యదర్శిగా రామాంజనేయులు తొమ్మిది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికల చేయడం జరిగింది, కనేకల్, హిరేహాల్ ,బొమ్మనహాల్, మండలాల్లో ఆయా కమిటీలను ఎన్నిక చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంతు,కోట్రేష్,మొలకమ్మురు తాలూ కా కార్యదర్శి జాఫర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజినేయులు,రాయదుర్గం మండల కార్యాలయం దుర్గన్న కనేకల్ మండల కార్యదర్శి గౌస్ పిర,హీరేహాల్ మండల కార్యదర్శి హనుమంతు,ఏపీ రైతు సంఘం ఉప జిల్లా అధ్యక్షులు సర్మాస్, రాయదుర్గం నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, మహిళా సమైక్య అధ్యక్షురాలు అబుదాబి,సయ కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు,పలు గ్రామాల ప్రజలు కార్యకర్తలు,పాల్గొన్నారు,

# చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి డివాల్డ్ బ్రెవిస్

**• గాయం కారణంగా టోర్నీకి దూరమైన గుర్జప్‌నీత్**

చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు అదిరే న్యూస్. గాయం కారణంగా టోర్నీకి దూరమైన పేసర్ గుర్జప్‌నీత్ సింగ్‌కు రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని సౌతాఫ్రికా 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ డివాల్డ్ బ్రెవిస్ భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. బ్రెవిస్?ను చైన్నై రూ.2.2 కోట్ల ధరకు తీసుకుంది. దీంతో ప్రస్తుత సీజన్?లో మిగిలిన మ్యాచ్?లకు బ్రెవిస్ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. 81 టీ20లు ఆడిన బ్రెవిస్ 1787 పరుగులు చేశాడు. ఇందులో 162 స్కోర్ అత్యధికం. ఇక 2022లో ఐపీఎల్?లో అడుగుపెట్టిన బ్రెవిస్ మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్?లో మొత్తం 10మ్యాచ్?ఆడిన ఈ యంగ్ డైనమిక్ 230 పరుగులు చేశాడు. టీ 20ల్లో దూకుడుగా ఆడడం బ్రెవిస్ స్పెషాలిటీ. క్రీజులో ఉన్నంతసేపు ధనాధన్ షాట్లతో అలరిస్తుంటాడు. దీంతో ఈ చిచ్చర పిడుగు బ్రెవిస్?కు 'బేబీ ఏబీడీ' అనే పేరు వచ్చింది.బ్రెవిస్ రాకతో చెన్నై జట్టు బ్యాటింగ్ బలం పెరగనుంది. అటు ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఇకపై ఆడనున్న మ్యాచ్?ల్లో అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నారు. అయితే గతేడాది జరిగిన మెగా వేలంలో డివాల్డ్ బ్రెవిస్?ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఈ యంగ్ స్టర్ అన్?సోల్డ్?గా మిగిలిపోయాడు. తాజాగా గుర్జప్?నీత్ సింగ్ గాయంతో దూరం కాగా, బ్రెవిస్?కు మళ్లీ ఐపీఎల్ అడే ఛాన్స్ దక్కింది. అయితే రిప్లేస్?మెంట్?లో బ్రెవిస్?ను తీసుకోవాలన్నది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది! కాగా, చెన్నై తమ తదుపరి మ్యాచ్?లో ముంబయి ఇండియన్స్?ను ఢీ కొట్టనుంది. ఆదివారం (ఏప్రిల్ 20) వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్? జరగనుంది. ప్రస్తుత ఐపీఎల్?లో చెన్నై పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్?లు ఆడగా, అందులో సీఎస్కే రెండే విజయాలు నమోదు చేసింది. ఫలితంగా 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు (10వ స్థానం)లో ఉంది. ఈ సీజన్?లో చెన్నై ఇప్పటికే సగం మ్యాచ్‌లు ఆడేసింది. ఇక ప్లే ఆఫ్స్?కు అర్హత సాధించాలంటే ఇకపై ఆడనున్న ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింట్లో నెగ్గాల్సిందే!

# సన్‌రైజర్స్ బౌలర్లు విఫలం

బ్యాటర్లు భారీ స్కోర్ చేయకుండా విఫలమై తక్కువ లక్ష్యం విధించగా దానిని కాపాడడంలో సన్‌రైజర్స్ బౌలర్లు విఫలమై కీలకమైన మ్యాచ్‌ను చేజార్చుకున్నారు. వికెట్లు తీయడానికి బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ ఒక్క వికెట్ తీయకపోవడం గమనార్హం. కెప్టెన్ పాట్ కమిన్స్ 3 వికెట్లు తీసి విజృంభించినా ఫలితం లేకపోయింది. ఈషాన్ మలింగ్ రెండు వికెట్లు తీయగా.. హర్షల్ పటేల్ 1 వికెట్ పడగొట్టాడు. స్కోర్‌ను సమం చేసిన వేళ ఒక్క పరుగు కోసం ముంబై ఇండియన్స్ దాదాపు పది నిమిషాలు ఎదురుచూసింది. ఈషాన్ మలింగ్ వేసిన 17వ ఓవర్ అద్భుతంగా మారింది. ఆ ఓవర్‌లో రెండు వికెట్లు దక్కాయి. ఒక్క పరుగు తీసేందుకు హార్దిక్ పాండ్యా సిక్స్‌కు ప్రయత్నించగా అది ఇషాన్ కిషన్ చేతిలో పడింది. దీంతో పాండ్యా విన్నింగ్ షాట్ ఆడదామనే ఆశ తీరలేదు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్ నమన్ ఎల్‌బీడబ్ల్యూ కావడంతో ముంబై అభిమానులు షాక్‌కు గురయ్యారు. గెలుపు ముందర రెండు వికెట్లు ఏమిటని విస్తుపోయారు. ఒక్క పరుగు రాకపోవడమేమిటని పిచ్చిలేసిన తిలక్ వర్మ 18వ ఓవర్ తొలి బంతికే బ్యాట్‌ను ఉన్నఫళంగా తిప్పేసి వెనకకు పంపించాడు. దాంతో ఫోర్ లభించగా ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు విజయం దక్కింది. కాగా గత మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి అత్యధిక స్కోర్ ఛేజ్ చేసిన సన్‌రైజర్స్ మళ్లీ బోల్తా కొట్టింది. మరో సంచలన ప్రదర్శన ఉంటుందని యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురుచూడగా ఆరెంజ్ ఆర్మీ పూర్తి నిరాశపర్చింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏమాత్రం పోరాటం చేయకుండా చేతులెత్తేశారు. బ్యాటింగ్‌లో బద్ధకం.. సత్తువ లేని బౌలింగ్‌తో ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించింది. వాంఖడే స్టేడియంలో జరిగిన పోరులో 4 వికెట్ల తేడాతో నెగ్గి సొంత గడ్డపై ముంబై మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట సన్‌రైజర్స్ హైదరాబాద్



బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. టాపార్డర్లు బ్యాట్ ఝుళిపించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పవర్ ప్లేలో రికార్డు స్కోర్ చేసిన బ్యాటర్లు తడబడ్డారు. గత మ్యాచ్ సెంచరీవీరుడు అభిషేక్ శర్మ అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. 28 బంతుల్లో 40 పరుగులు చేసి ఔటవగా.. ట్రావిస్ హెడ్ 28 పరుగులకే పరిమితమవగా.. ఇషాన్ కిషన్ 2 పరుగులకే ఔటవడంతో ఆరెంజ్ ఆర్మీకి భారీ దెబ్బ తగిలింది. నితీశ్ కుమార్ రెడ్డి (19) భారీ స్కోర్ చేయలేకపోగా.. హెన్రిచ్ క్లాసెన్ 37 పరుగులతో పర్వాలేదనిపించాడు. యువ బ్యాటర్ అనికెట్ వర్మ చివర్లో మెరుపులతో 18 పరుగులు చేయగా.. పాట్ కమిన్స్ (8) ఆఖర్లో సిక్స్‌తో ఇన్నింగ్స్ పూర్తి చేశాడు. తమ సొంత గడ్డపై ముంబై బౌలర్లు అద్భుతమైన బౌలింగ్‌తో సన్‌రైజర్స్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. భారీ స్కోర్‌పై కన్నేసిన ఆరెంజ్ ఆర్మీని తక్కువ స్కోర్‌కు పరిమితం చేశారు. మొదటి బంతి నుంచి ఆఖరి బంతి వరకు పరుగుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన ముంబై బౌలర్లు తమ వ్యూహంలో విజయం సాధించారు. విల్ జాక్స్ 2 వికెట్లతో సత్తా చాటగా.. సీనియర్ బౌలర్ బుమ్రాతోపాటు బౌల్ట్, కెప్టెన్ హార్దిక్ పాండ్యా తలా ఒక్కో వికెట్ తీశారు.తక్కువ స్కోర్ ఛేదించడానికి బరిలో దిగిన ముంబై ఇండియన్స్ సునాయమాసంగా మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. 18.1 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 166 పరుగులు సాధించి మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ప్రత్యర్థి బ్యాటర్ల మాదిరిగానే ముంబై బ్యాటర్లు కూడా పరుగులు తీసేందుకు కష్టపడ్డారు. ఏ బ్యాటర్ కూడా భారీ స్కోర్ చేయలేక తడబడి 6 వికెట్లు కోల్పోవాల్సి వచ్చింది. రియాన్ రికల్టన్ (31), రోహిత్ శర్మ (26), విల్ జాక్స్ (36), సూర్యకుమార్ యాదవ్ (26) తక్కువ స్కోర్ అయినా కూడా విజయంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా 21 పరుగులు చేయగా.. నమన్‌ధీర్ పరుగు చేయకుండానే వెనుదిరగా.. తిలక్ వర్మ 21 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించాడు.

# చాహల్ నువ్వంటే చాలా ఇష్టం!

**• పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా**



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇటీవలే కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై అత్యంత స్వల్ప స్కోరును (112) కాపాడుకుని అదిరే విజయాన్ని సాధించింది. ఈ మ్యాచులో చాహల్ 4/28 దెబ్బకు కేకేఆర్ 95 పరుగులకే చాపచుట్టేసింది. దీంతో చాహల్ పై పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా ప్రశంసల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే 2009లో తామిద్దరు కలిసి దిగిన ఫొటోను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్ వైరల్ గా మారింది. అలానే ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో కలిసి పంజాబ్ మ్యాచ్ ఆడుతోన్న సందర్భంగా చాహల్ తో కలిసి చేసిన చిట్ చాట్ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో కూడా ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది."ఎలా మొదలైంది ఇప్పుడు ఎలా సాగుతోంది. అప్పట్లో 2009లో కింగ్స్ కప్ సందర్భంగా చాహల్ ను కలిశాను. అప్పుడు నేను క్రికెట్ కు కొత్త. అతనేమో అండర్ 19 క్రికెటర్. ఇన్నేళ్ల ప్రయాణంలో అతడు అద్భుతమైన క్రికెటర్ గా ఎదిగాడు. అతడి పోటీతత్వం నాకు నచ్చుతుంది. అందుకే అతడు నా జట్టులో ఉండాలని అనుకుంటాను. నేను చాహల్ కు బిగ్ ఫ్యాన్. ఎందుకంటే గత మ్యాచులోని అతడి ప్రదర్శనే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా అతడు ఇలానే రాణిస్తున్నాడు." అని క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది ప్రీతి జింటా.



# అందరూ ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలన్నాను

**• వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు**

**• అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో వ్యూహాలు రచించడం, సరదా చర్యలతో ఉండటమే కాదు.. సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు కోపంగా కూడా ప్రవర్తిస్తాడన్న సంగతి తెలిసిందే. అందరిముందే వారిని గట్టిగా తిడుతూ కూడా కనిపిస్తంటాడు. అలా 2024లో ఇంగ్లాండ్ తో టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో అతడు.. టీమ్ మేట్స్‌ను ఫ్రస్టేషన్‌తో అన్న మాటలు స్టంప్ మైకులో రికార్డై తెగ వైరల్ అయ్యాయి. తాజాగా ఆ సందర్భాన్ని గుర్తు చేసుకున్న హిట్ మ్యాన్.. అలా ఎందుకు అన్నాడో వివరించాడు."మీరేమైనా గార్డెన్‌లో వాకింగ్ కు వచ్చారా.." అంటూ సహచర ఆటగాళ్లను తీవ్ర స్వరంతో మందలించాడు రోహిత్ శర్మ. దాని గురించి మాట్లాడుతూ.. "ఆరోజు వైజాగ్‌లో మ్యాచ్. అప్పుడు ఓవర్ ముగిసిన సమయంలో మా ఆటగాళ్లు.. ఏదో గార్డెన్ లో వాకింగ్‌కు వచ్చినట్లుగా ప్రశాంతంగా అటు ఇటు తిరుగుతున్నారు. ఒక్కరు కూడా పరిగెత్తడం లేదు. మైదానంలో చురుగ్గా అస్సలు కనిపించలేదు. నేను స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్నాను. మ్యాచ్ ఎక్కడ చేజారిపోతుందేమోనని అనిపించింది. అది మాకు ఎంతో ముఖ్యమైన గేమ్. మేం గెలిచి తీరాల్సిన మ్యాచ్ అది. అందుకే ఈరోజు అందరూ ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి అని అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను. కానీ వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు. దీంతో రెండు మూడు ఓవర్లు చూశా. క్రికెట్ ఇలా ఆడకూడదు. అందుకే నాకు కోపం వచ్చింది. ప్రత్యర్థి జట్టు భాగస్వామ్యాలను విడదీయాలని చెప్పాను. అలాంటి పరిస్థితుల్లో అందరూ కలిసి శ్రమిస్తేనే ఫలితం వస్తుంది. కానీ అప్పుడు మా వాళ్లంతా ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నట్లు కనిపించింది. అందుకే అలా అన్నాను" అని రోహిత్ శర్మ అప్పుడు జరిగిన సంఘటనను వివరించాడు.ప్రస్తుతం రోహిత్ శర్మ.. ఐపీఎల్ 2025లో సరైన ప్రదర్శన చేయట్లేదు. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటివరకు 6 మ్యాచ్‌లలో 13.67 సగటుతో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. ఇక రీసెంట్ గా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో కూడా రోహిత్ భారీ స్కోర్ చేయలేకపోయాడు. 16 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఉన్నది కాసేపే అయినా తనదైన స్టైల్ లో దూకుడుగా అదిరిపోయే షాట్లు ఆడాడు. అందులో 3 సిక్సర్లు కూడా ఉన్నాయి.



# గ్లెన్ ఫిలిప్స్ స్థానంలో దాసున్ షనక

**• గుజరాత్ టీంలో కీలక మార్పు**

గుజరాత్ టైటాన్స్ తన స్క్వాడ్ లో ఒక మార్పు చేసింది. గాయపడిన ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ స్థానంలో మరో ఆటగాడిని తీసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో ఫిలిప్స్ గాయపడ్డాడు. ప్రసిధ్ కృష్ణ బౌలింగ్ చేస్తున్నప్పుడు ఇషాన్ కిషన్ పరుగు కోసం ప్రయత్నించగా, రనౌట్ చేసే క్రమంలో తొడ కండరాలగాయానికి ఫిలిప్స్ గురయ్యాడు. దీంతో వెంటనే అతడిని డ్రెస్సింగ్ రూంకి తరలించి, చికిత్స అందించారు. ఆ తర్వాత గాయం తీవ్రత తెలియడంతో మెరుగైన చికిత్స కోసం తనని న్యూజిలాండ్ పంపించారు. ఈ సీజన్ లో గుజరాత్ తరపున ఆడుతున్న ఫిలిప్స్ కు తుదిజట్టులో ఆడే అవకాశం రాలేదు. సన్ పై మాత్రం ఫీల్డింగ్ చేసి, అన్ లక్కీగా గాయపడ్డాడు. అతని స్థానంలో శ్రీలంకకు చెందిన మాజీ కెప్టెన్ దాసున్ షనకను గుజరాత్ టీమ్ తీసుకుంది. దీనికి ఐపీఎల్ మేనేజ్మెంట్ కూడా ఆమోదం తెలిపింది. ఐపీఎల్లో ఇప్పటివరకు మూడు జట్ల తరపున ఫిలిప్స్ ప్రాతినిధ్యం వహించాడు. గతంలో రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడినా, తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఇప్పటివరకు కేవలం 8 మ్యాచ్ లే ఆడాడు. ఇక గతేడాది మెగావేలంలో తనను గుజరాత్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్ లు ఆడినప్పటికీ, ఫిలిప్స్ కు తుదిజట్టులో చాన్స్ దొరకలేదు. గత చాంపియన్స్ ట్రోఫీలో ఫీల్డర్ గా అందరి దృష్టిని ఫిలిప్స్ ఆకర్షించిన సంగతి తెలిసిందే. ఇక సబ్ స్టిట్యూట్ ఫీల్డర్ గా గాయపడటంతో ఈ సీజన్ లో ఫిలిప్స్ ప్రస్థానం ముగిసినట్లయ్యింది. మరోవైపు షనకతో రూ. 75 లక్షలకు జీటీ ఒప్పందం చేసుకుంది. లంక ఆల్ రౌండర్ షనకకు ఆల్ రౌండర్ గా మంచి గుర్తింపు ఉంది. జాతీయ జట్టు తరపున 102 టీ20 మ్యాచ్ ల్లో 5 అర్ధ సెంచరీలు చేయగా, 33 వికెట్లు తీశాడు. అలాగే 71 వన్డేలు, 6 టెస్టులు ఆడాడు. ఇక టీ20 ఫార్మాట్ లో జరిగిన ఆసియా కప్ 2022ను లంక గెలవడంతో సారథిగా షనక కీలకపాత్ర పోషించాడు.ఇక 2023లోనూ రీప్లేస్ మెంట్ గా షనక.. గుజరాత్ తరపున ఆడాడు. ఆ సీజన్ లో కేన్ విలియమ్సన్ గాయపడటంతో అతని స్థానంలో షనకను తీసుకున్నారు. ఈ సీజన్ లో గుజరాత్ అద్భుత ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్ ల్లో నాలిగింటిలో గెలుపొంది, రెండింటిలో ఓడిపోయింది. దీంతో 8 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నెం. 2 పొజిషన్ లో ఉంది. 2022 లో చాంపియన్ గా నిలిచిన గుజరాత్,, తర్వాత ఏడాది రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఇక తర్వాతి మ్యాచ్ ను శనివారం అహ్మదాబాద్ లో టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్ తో గుజరాత్ ఆడనుంది.



శనివారం,
19 ఏప్రిల్ 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





# విజయవాడలో కీర్తి సురేశ్ సందడి

విజయవాడలో టాలీవుడ్ మహానటి కీర్తి సురేశ్ సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చారు.కీర్తి సురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నటితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధిం చిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నేను శైలజా' అనే మూవీతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది కీర్తి సురేశ్. ఆ తర్వాత 'మహానటి'తో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం కీర్తి ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కీర్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటి రాధికా ఆప్టే కీలక పాత్రలో నటించబోతుంది.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతి

**● పాత కథకు కొత్త మెరుగులు**

నిర్మాణంలో ఉండగానే చర్చనీయాంశమైన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్‌రామ్ సినిమా అనగానే మాస్ ఆడియన్స్ సినిమాపై ఆసక్తి చూపించడం సాధారణం. ఈ సినిమాలో ఆయనకు సీనియర్ నటి విజయశాంతి కూడా తోడవ్వడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. పైగా తల్లీకొడుకుల నేపథ్య కథాంశంతో రూపొందిన ఈ సినిమాలో విజయశాంతి తనకు బాగా కలిసొచ్చిన పోలీసాఫీసర్ రోల్ చేశారు. కల్యాణ్‌రామ్ పాత్ర అత్యంత శక్తిమంతంగా ఉంటుందని ప్రమోషన్స్‌లో మేకర్స్ తెలియజేశారు. కథలోకి వెళితే..వైజయంతి(విజయశాంతి) సిన్సియర్ ఐపీఎస్ ఆఫీస్. ఆమెకు ఒక్కకానొక్క కొడుకు అర్జున్(కల్యాణ్‌రామ్). అర్జున్‌ని ఎలాగైనా ఐపీఎస్ ఆఫీసర్‌గా చూడాలనేది వైజయంతి కల. అందుకు తగ్గట్టే తనను ఐపీఎస్ చదివిస్తుంది. ట్రైనింగ్ కోసం ఢిల్లీ పంపిస్తుంది. ఏడాది ట్రైనింగ్ పూర్తి చేసుకొని తిరిగిరావాల్సిన అర్జున్.. వెళ్లిన అయిదోరోజే తిరిగి వచ్చేస్తాడు. కారణం తన తండ్రి మరణం. నేవీ అధికారి అయిన తన తండ్రి సముద్రంలో ప్రమాదవశత్తూ మరణించాడని పోలీసులు చెబుతారు. నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు.. అదో హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్.. తన తండ్రిని చంపిన వ్యక్తులపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ.. అర్జున్‌ని వైజయంతి వారిస్తుంది. చట్టప్రకారం దోషులకు శిక్షపడేలా చేస్తానని, నువ్వు ఐపీఎస్ పూర్తి చేయాలని చెప్పి కొడుకుని మళ్లీ ట్రైనింగ్‌కి పంపిం చేస్తుంది. ఏడాది తర్వాత అర్జున్ శిక్షణ ముగించుకొని తిరిగొస్తాడు. తన తండ్రి కేసుకు సంబం ధించిన జడ్జిమెంట్ ఆరోజే. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశత్తే జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుంచి బయటకొస్తూనే వైజయంతిని అవమానంగా మాట్లాడ తారు. అన్యాయం ముందు చట్టం, న్యాయం ఓడిపోవడం కళ్లారా చూస్తాడు అర్జున్. తన కళ్లముందే తల్లిని అవమానిస్తుంటే భరించలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే హంతకుడ్ని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలో 41మందిని నరికి చంపేస్తాడు. ఐపీఎస్ కావాల్సిన కొడుకు కంటిముందే హంతకుడుగా మారడం చూసిన వైజయంతి నిశ్చేష్టురాలైపోతుంది. గూండాగా మారిన కొడుకు మీదే యుద్ధానికి సిద్ధమవు తుంది. మరి విధి విడదీసిన ఈ తల్లీబిడ్డలు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూం డాగా మారి సాధించిందేంటి? అన్నదే సినిమా కథ.భావోద్వేగాలతో కూడిన మాస్ ఎంటర్‌టైనర్ ఇది. దర్శకుడు ప్రదీప్ చిలుకూరి సినిమాను నడిపించిన విధానం బావుంది. హీరోను గూండాగా ఓపెన్ చేసి, తాను అలా మారడానికి గల కారణాన్ని హృద్యంగా చెప్పిన తీరు బావుంది. తండ్రిని చంపిన వారిపై పగతీర్చుకోవడం.. కష్టాల్లోవున్న జనాలకు అండగా నిలవ డం.. కథలో ప్రధానమైన అంశాలు ఈ రెండు అయితే.. వీటికి తోడు డ్రగ్స్‌ని, మాఫియాని కూడా లింక్ చేశాడు దర్శకుడు. ఒకడ్ని మించిన ఒకడ్ని విలన్‌గా పరిచయం చేసుకుంటూ.. ఒకడి తర్వాత ఒకడ్ని చంపుకుంటూ మొత్తంగా తెరంతా రక్తపాతాన్ని సృష్టించేశాడు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ బావున్నాయి. ఓ దశలో కథలోని ఎమోషన్‌ని యాక్షన్ డామినేట్ చేసిందా అనిపిస్తుంది.






# గుడి కావాలంటున్న ఊర్వశి రౌతేలా

వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌతేలా... ఆఫ్ స్క్రీన్ లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఓక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కువైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.




# బద్రీ..రీ రిలీజ్‌కు సన్నాహాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.

## సుకుమార్ చేతుల మీదుగా దూరదర్శని మూవీ 'అపనా తనామనా' లిరికల్ వీడియో విడుదల

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కలిపింది ఇద్దరిని అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు నానీడ వెళుతుందా అనే లిరికల్ వీడియో సాంగ్‌కు కూడా అనూహ్యమైన ప్రశంసలు లభించాయి. తాజాగా ఈ చిత్రం నుంచి అనే లిరికల్ వీడియోను పాన్ ఇండియా దర్శకుడు పుష్ప, పుష్ప-2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు.సింధుజ, శ్రీనివాసన్ ఆలపించిన ఈ బ్యూటిఫుల్‌సాంగ్‌కు సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. ఈ సందర్భంగా దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ " ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి' అన్నారు. హీరో సువిక్షిత్ మాట్లాడుతూ" నా అభిమాన దర్శకుడు, నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్ చేతుల మీదుగా మా సాంగ్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

# కన్నప్ప అద్భుతంగా ఉంటుంది




మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు



విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు.అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656